

## ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

- మంత్రి తుమ్మల
- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

16వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 16, మార్చి 2024 16 పేజీలు




## ఈసారైనా టీడీపీ.. నిలబడుతుందా

పార్లమెంట్ ఎన్నికల్లో దారెటు
గత అసెంబ్లీ నాటి నిర్ణయాలేనా
గందరగోళంలో పార్టీ క్యాడర్
కాంగ్రెస్‌తో ఇమడలేకపోతున్న కార్యకర్తలు

2వ పేజీలో...

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఈ సారైనా పార్లమెంట్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నిలబడుతుందా అంటే..,"ఏమో..చెప్పలేమనే సమాధానమే" క్యాడర్ వైపునుంచి వినిపిస్తున్నది. అంతే కాదు.,ఆమేరకు ఏర్పాట్లేవీ కనిపించడంలేదు కూడా. అధికార కాంగ్రెస్-బిజెపిలతో పాటు, ప్రతిపక్ష బిఆర్ఎస్ కూడా ఈవిషయంలో చాలా హడావిడి పడుతున్నాయి. ఏర్పాట్లు ముమ్మరం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో సుదీర్ఘ రాజకీయ నేపథ్యమున్న టిడిపి ఉలుకూ పలుకూ లేకుండా ఉండటంతో క్యాడర్ మళ్ళీ గందరగోళంలో పడిపోయింది. మాకిదేంఖర్మ అంటూ నిట్టూరుస్తున్నది. అసలు నిలబడతారో లేదో చెప్పరు. లేకపోతే తెలంగాణాలో కాడి పారేశారమనీ స్పష్టం చేయరు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో అనధికారికంగా కాంగ్రెస్‌కి సేవచేశారు. ఆమేరకు ఫలితాలనూ అందించారు. సరే ఆనాటి రాజకీయ పరిస్థితులు వేరులే అని కార్యకర్తలంతా సరిపెట్టుకున్నారు. మరి త్వరలో రాబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లోనైనా నిలబడితే కాస్తయినా ప్రతిష్ఠ

## సిగ్గుచేటు




తెల్లం ప్రతిఅడుగు కాంగ్రెస్ చుట్టూ
భారాస అధ్యక్షుని పనితీరుకు చెంపపెట్టు
రాజకీయాల్లో పొంగులేటి కనికట్టు
నెరవేరుతున్న పదికిపది ఒట్టు
మబ్బులు కమ్మేస్తున్నాయి కారుచుట్టూ

### చే'జారిన' ఉన్న ఒక్కసీటు

పొంగులేటి...రాజకీయ ఎత్తుగడల్లో ఆయనకు ఆయనే సాటి... తెరాసలో రాజకీయంగా ఓ ప్రణాళికాబద్ధంగా అణగదొక్కబడ్డఆయన గులాబీ పార్టీ పతనమే లక్ష్యంగా పావులు కదిపి జిల్లాలో కారుపార్టీకి చుక్కలు చూపించారు. ఎన్నికలకు కొన్ని నెలలు ముందే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క తెరాస ఎంఎల్ఏ లేకుండా చేస్తానని సవాల్ విసిరిన ఆయన అందుకు తగ్గట్టుగానే జిల్లాలో కారుపార్టీకి కాలుపెట్టే పరిస్థితిలేకుండా చేశారు.

భద్రాద్రి కొత్తగూడెం క్రైంబ్యూరో, ప్రభాతవార్త



ఉమ్మడి ఖమ్మంజిల్లాలో అందరివాడిగా పేరున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాజకీయంగా కావాలనే అణగదొక్కాలని చూసిన బిఆర్ఎస్ భారీమూల్యమే చెల్లించుకుంది. ఓ ప్రణాళికా బద్ధంగా పొంగులేటిని పార్టీపరంగా బలహీనపర్చే చర్యల్లో భాగంగా అనేక

2వ పేజీలో...

## వేడెక్కిన ఖమ్మం రాజకీయాలు

నేడు మోగనున్న ఎన్నికల నగారా
అభ్యర్థుల ఎంపికలో మారిన ప్రాధాన్యతలు
18న ఖరారు కానున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి...!

ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి : ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంటు ఎన్నికల రాజకీయాలు వేసవి ఎండలతో పాటు వేడెక్కుతున్నాయి. బిఆర్ఎస్ మినహా ప్రధాన పార్టీలు అభ్యర్ధుల ఎంపికలో అచితూచి అడుగులు వేస్తున్నాయి.ఇదిలా ఉంటే జాతీయ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన షెడ్యూలు ఈనెల 16న సాయంత్రం కేంద్రం ఎన్నికల సంఘం కమీషనర్ విడుదల చేయనున్నారు.ఉత్కంఠ రేపుతున్న ఖమ్మం కాం గ్రెస్ ఎంపీ అభ్యర్థి పేరు దాదాపు ఈనెల 18న ఖరారు అవు తుందని ప్రచారం జరుగుతోంది.ఇక ఇటీవల బిజేపిలో చేరిన జలగం వెంకటరావు తనకు టికెట్ దక్కుతుం దని ఆశిస్తున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో ప్రాధాన్యతలు మారిపోయాయి..

2 లో..




2 లో..

## గర్వపు మాటలు నిర్లక్ష్యపు సమాధానాలు



8వ పేజీలో...

చింతకాని, ప్రభాతవార్త

సమ న్యాయం చేసే అధికారులే దుర్మార్గంగా వ్యవహరిస్తుంటే ఇంకేముంది అతనికింద పని చేసే వారు కూడా తమకిష్టారాజ్యంగా ఇష్టమొచ్చినట్టు ఆడుతూ, పాడుతూ ఉద్యోగం చేస్తూ చేయాల్సిన పనులు పక్కన

వామ్మో ఇదేమి అధికారులు
తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులందరూ ఐఎఎస్‌లే..
సమస్యల పరిష్కారం కోసం వెళ్లితే అసభ్య సమాధానాలు
విసుగు చెందిన మండల వాసులు
ఎక్స్వైరీ పేరుతో కాలయాపన
ఇష్టారాజ్యంగా రెవెన్యూ అధికారులు
చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

## బీఆర్ఎస్ పగ్గాలు ఎవరికి ...?

-ఆర్వీ, మానేల పేర్లు పరిశీలన
-తెల్లం వైఖరితో ప్రత్యామ్నాయంపై నేతల దృష్టి
-నేడు చర్లలో బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం

ప్రభాతవార్త, భద్రాచలం :





# వేడెక్కిన ఖమ్మం రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి..)

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ నేడు వస్తుందని చెబుతున్న సందర్భంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్లమెంటు ఎన్నికల సందడి ఊపందుకుంది. ఇప్పటికే ప్రధాన పార్టీల అధినేతలు పార్లమెంటు ఎన్నికల శంఖారావం పూరించారు.కాంగ్రెస్ పార్టీ పక్షాన జాతీయ నేతలతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే శంఖం పూరించగా, బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కూడా ఎన్నికల యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇక మరో ప్రధాన పార్టీ అయిన బిజేపి అగ్రనేతలు ఎన్నికల సమరనాధం వినిపిస్తూనే ఉన్నారు.రాజకీయ మేధావుల, వ్యూహకర్తల, ఊహలకు, అంచ నాలకు అందని ఖమ్మం ఎన్నికల రాజకీయాలు, పార్లమెంటు ఎన్నికల వేళ మరోసారి ఉత్కంఠ రేపుతున్నాయి. ఖమ్మంలో ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లోను ఘన విజయం సాధిస్తుందని అంచనాలు వేస్తున్నారు.అయితే ఇక్కడ ఎంపీ అభ్యర్థిగా ఎవరు రంగంలో నిలవబోతున్నారనేది తేలాల్సి ఉంది. ఇప్పటికే గులాబీ పార్టీ సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావుకే టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. ఇక బిజేపి విషయానికొస్తే జలగం వెంకట్రావుకు ఖమ్మం టిక్కెట్ ఇస్తారని ప్రచారం జరుగుతోంది. వెంక ట్రావు ఇప్పటికే సత్తుపల్లి, కొత్తగూడెం తదితర అసెంబ్లీ సిగ్మెంట్ల పరిధిలో చాపకింద నీరులా తమ కార్యకర్తల ద్వారా ఓటర్లను కలుసుకునే కార్యక్రమం చేయడం, టిక్కెట్ దక్కుతుందనే ప్రచారానికి బలం చేకూర్చుతోంది. కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం దాదాపు అర డజనుకు పైగా పరిశీలనలో ఉన్నా య్.కాంగ్రెస్ టికెట్ విషయంలో అభ్యర్థి అర్హతలను పక్కనపెట్టి రెడ్డి సామాజిక వర్గానికి కేటాయిం చాలని, కొందరు కమ్మ సామాజిక వర్గానికి కేటాయించాలని మరికొందరు, లేదు వెనుకబడిన తరగతులకు కేటాయించాలని ఇంకొందరు అదిష్టానం వద్ద తమ తమ గళం వినిపించడం విశేషం.

**– అభ్యర్థుల ఎంపికలో మారిన ప్రాధాన్యతలు–**

ఒకప్పుడు ప్రధాన రాజకీయ పార్టీ తమ ఎంపీ అభ్యర్థిని నిర్ణయించాలంటే అతని గుణ గుణాలతో పాటు, ఆ పార్టీ సిద్ధాంతాల ప్రాతి పదికగా, ఆయన ప్రజలకు చేసిన సేవలు, నిబద్ద తో పాటు విద్య అర్హతలు, అన్నింటిని చూసేవారు. నైతిక విలువలు, సేవాదృక్పథం వంటి అర్హతలను ప్రాధాన్యతలుగా తీసుకొని, ఎంపిక చేసేవారు. ప్రస్తుత ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక విషయంలో ఒకనాటి ప్రాధాన్యతలకు పూర్తి భిన్నంగా కొత్త ప్రాధాన్యతలు ఆచరణలోకి వచ్చిన పరిణామాన్ని అందరం చూస్తున్నాం.మారిన ప్రాధాన్యతల ప్రకారం ఒక పార్టీకి ఎంపీ అభ్యర్థి కావాలంటే పాత తరం ప్రాధాన్యతలు ఎంత మాత్ర అక్కర్లేదు.పార్టీ సిద్ధాంతాలతో సంబందం లేకుండా టిక్కెట్ ఇస్తే ఏదో విధంగా అతను గెలవగలడు అని ఆ పార్టీ భావిస్తే, అతనికి టికెట్ ఖరారు చేస్తున్నారు. మరి కొంతమంది తనకు టిక్కెట్ ఇస్తే తన సీటుతో పాటు ఇంకో సీటును గెలిపించడానికి అవసరమైన వనరులన్నింటిని కల్పిస్తామని చెబుతున్నారు.ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా కమ్యూ నిస్టు లు మినహా, మిగతా పార్టీలు ఇటువంటి ఆఫర్ చేస్తున్న అభ్యర్థులకు అధిక ప్రాధాన్య తని స్తున్న సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఖమ్మం కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయ త్నం చేస్తున్న ఆశావా హుల్లో కాంగ్రెస్ ఇటువంటి ఆఫర్ ఇచ్చి టిక్కెట్ ఆశిస్తున్న వ్యక్తికే ఖమ్మం సీటు దక్కుతుందనే ప్రచారం జోరుగా సాగుతోంది.

**– 18న ఖరారు కానున్న కాంగ్రెస్ అభ్యర్థి..!**

కాంగ్రెస్ ఖమ్మం ఎంపీ టికెట్ కోసం హేమాహేమీలు పోటీ పడుతున్నారు. వి.హనుమంతరావు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రాయల నాగేశ్వరరావు,ఎన్నికల సందర్భం లో మాత్రమే టిక్కెట్ కోసం ప్రయత్నం చేసే కాంగ్రెస్‌లో సభ్యత్వం కూడా లేని వంకాయల పాటి రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ ఖమ్మం నగర అధ్యక్షుడు ఎండి జావేద్, ముగ్గురు మంత్రులకు సంబంధించిన బందు వర్గం, సీటు కోసం పోటీ పడుతున్నారు. డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఎంపీ టికెట్ కోసం పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తున్నారు.ఆమె ఏకంగా ఖమ్మంజిల్లా నుంచి 500కార్లలో ర్యాలీగా వెళ్లి గాంధీభవన్‌లో ఎంపీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేశారు.ఇక రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నిస్తుండగా, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి ఎంపీ టికెట్ కోసం యత్నిస్తున్నారు.అయితే వీరు గాక మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావుతో సహా మరికొందరు ఎంపీ టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు.ప్రస్తుతం మారిన అర్హత ప్రాధాన్యతలను పరిశీలించినప్పుడు ఖమ్మం టికెట్ ఇస్తే, ఖమ్మంతో పాటు పక్కనే ఉన్న మహబూబాబాద్ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ ఎంపీని గెలిపిస్తామని వాగ్దానం చేసినట్టు చెబుతున్న పొంగులేటి సోదరుడు ప్రసాదరెడ్డికే కాంగ్రెస్ టికెట్ దక్కవచ్చునే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి.అయితే కాంగ్రెస్ అధిష్టానం,కాంగ్రెస్ పార్టీకి అది నుంచి నమ్మకమైన మల్లు కుటుంబానికి కూడా ప్రాధాన్యతను ఇవ్వవచ్చని చర్చ కూడా బలంగానే వినిపిస్తోంది.మొత్తం మీద పార్లమెంటు ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి.కాంగ్రెస్ అభ్యర్థి ఖరారు కూడా త్వరలోనే కానుండడంతో దాదాపు రాజకీయ పార్టీలు ఎన్నికల మూడ్లోకి వెళ్లిపోయాయని చెప్పవచ్చు.

# సిగ్గుచేటు...

(మొదటి పేజీ తరువాయి..)

కుయుక్తులు,కక్షసాదింపు చర్యలకు పాల్పడిన బిఆర్ఎస్‌పార్టీ పినపాక నియోజకవర్గంలో పొంగులేటిని ఘోరంగా అవమానించేలా వేసిన అడుగులు కారుపార్టీ పతనానికి నాందిపలికాయి. సౌమ్యంగా,మౌనంగా,నవ్వుతూ ఉండే పొంగులేటి పినపాక పరిణామాల అనంతరం రాజకీయంగా నూతన వరవడిదిశగా వేసిన అడుగులే నేడు కారుపార్టీలో కల్లోలానికి కారణంఅయింది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బలమైన నేతగా ఉన్న పొంగులేటిపై ఎందుకో బిఆర్ఎస్ పెద్దలు జెలసీని ప్రదర్శిం చేవారు.చివరకు జిల్లాలో ఆయనకున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని స్థితికి వచ్చేసిన బిఆర్ఎస్ భవిష్యత్‌ను అంచనా వేయడంలో దారితప్పింది.ప్రజలగుండెల్లో ఉన్న పొంగులేటిపై యుద్ధాన్ని ప్రకటించి ఆయన్ని రాజకీయంగా నిర్వీర్యం చేయడమే పనిగా పెట్టుకొంది.చివరకు అదే ఆపార్టీ కొంపముంచింది.

గుళాబీపార్టీలో ఎదురౌతున్న చేదుఅనుభవాలను తొలుత సహనంగానే భరిస్తూ వేచిచూసే దోరణితోనే ఉన్న పొంగులేటి ఆపార్టీనుండి ఎదురౌతున్న అవమానాలు తారస్థాయికి చేరుకోవడంతో నూతన రాజకీయ ఎత్తుగడలకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే జిల్లాలో తనప్రాభల్యం చాటుకునే లక్ష్యంతో అనేక ఆలోచనల అనంతరం కాంగ్రెస్‌పార్టీలో చేరారు. రేవంత్‌రెడ్డి దూకుడుకు పొంగులేటి ఆలోచనలు చాతుర్యంతోడైతే బిఆర్ఎస్‌కు భారీనష్టం వాటిల్లే అవకాశం ఉంటోందనే రాజకీయవిశ్లేషకుల అంచనాలకు తగ్గట్టే జిల్లా వ్యాప్తంగా ఫలితాలువచ్చాయి.

**నెరవేరుతున్న పదికిపది సవాల్**

బిఆర్ఎస్ పార్టీనుండి ఎదురైన అవమానాల నేపథ్యంలో ఆపార్టీ పతనమే లక్ష్యంగా రాజకీయ ఎత్తుగడలకు శ్రీకారం చుట్టిన శ్రీనివాసరెడ్డి ఎన్నికలకు కొన్ని నెలల ముందే ఉమ్మడి ఖమ్మంజిల్లా నుండి ఒక్క ఎంఎల్ఏని కూడా అసెంబ్లీలోకి అడుగు పెట్టనివ్వనని సవాల్ విసిరారు.పొంగులేటి సవాల్‌ను బిఆర్ఎస్ హాస్యాస్పదంగానే తీసుకుంది.కానీ కారుపార్టీ పతనాన్ని బలంగా కోరుకున్న శ్రీనన్న తన ఆలోచనలకు తగ్గట్టుగానే రాజకీయంగా చాపక్రింతనీరులా పావులు కదుపుతూ వచ్చారు.పొంగులేటి ఎదైతే బలంగా కోరుకున్నారో ఎన్నికల ఫలితాలు అందుకు తగ్గట్టుగానే వచ్చాయి.ఉమ్మడి ఖమ్మంలో పది అసెంబ్లీస్థానాలకు గానూ 9స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.ఒక్క భద్రాచలం నియోజకవర్గంలో మాత్రమే బిఆర్ఎస్ పాగావేసి గుడ్డిలో మెల్లలా పరువుదక్కించుకుంది.అయితే భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి ఓటమి స్వయంకృపారాదమే.

**ఒట్టునిలబెట్టుకునే పనిలో గుట్టుగా..**

ఉమ్మడి ఖమ్మంజిల్లాలో పదికి పదిసీట్లు గెలిచితీరుతానని సవాల్ విసిరిన పొంగులేటి భద్రాచలం సీటు కోల్పోవడంపై కొద్దిపాటు అసంతృప్తితో ఉన్నప్పటికీ ఆసీటును సైతం కాంగ్రెస్ ఖాతాలో వేసేదిశగా చాపక్రిందనీరులాపావులు కదుపుతూనే వస్తున్నారు.అందులో భాగంగానే బిఆర్ఎస్ ఎంఎల్ఏతో టచ్‌లో ఉంటూ ఆయన్ని హస్తంవైపు అడుగులు వేసేలా చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలను ఇచ్చాయి.ప్రస్తుతం భద్రాచలం ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావ్ కాంగ్రెస్‌కు దగ్గరైయ్యారు.సిఎం రేవంత్‌రెడ్డిని కుటుంభసమేతంగా కలిసివచ్చిన ఆయన ముఖ్యమంత్రి సభల్లో స్నేహపూర్వకంగా పాల్గొంటూ వస్తున్నారు.ప్రస్తుతం తెల్లం ప్రతీఅడుగు కాంగ్రెస్ అనుకూలంగానే ఉండటంతో కొన్ని రాజకీయలెక్కల అనంతరం ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.అయితే బిఆర్ఎస్ ఎంఎల్ఏ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారడంతో కారుపార్టీలో కలవరం మొదలైంది.

**ప(స)త్తాలేని నాయకత్వం**

పొంగులేటి ఎత్తుగడలను తిపికొట్టే నాయకత్వం బిఆర్ఎస్ పార్టీలో కరువవడంతో ఉన్న ఒక్క ఎంఎల్ఏ ఊడిపోతున్న పట్టించుకునే పరిస్థితి లేకుండాపోయింది .ప్రస్తుతం ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఈ వ్యవహారంపై పెద్దగాస్పందించక పోవడం ఆయన నాయకత్వవైఫల్యానికి నిదర్శనమనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి.ఆయన ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిగా కాకుండా షోషల్‌మీడియా నాయకుడిగానే చలామణిఅవుతున్నారనే విమర్శలు వ్యక్తమౌ తున్నాయి.ఓవైపు పార్టీనుండి గెలిచిన ఒక్క ఎంఎల్ఏ కూడా కాంగ్రెస్‌కు స్నేహ హస్తం అందించే ప్రయత్నంలో ఉంటే జిల్లా అధ్యక్షుడు తనపాత్రను పోషించకుండా షోసల్ మీడియా వేదికగా ఉపయోగంలేని పోస్టులు పెడుతూ పలచన అవుతున్నారనే భావన గుళాబీశ్రేణుల్లోనే వ్యక్తమౌతున్నాయి.ఫేస్‌బుక్ వేదికగా బిఆర్ఎస్ అధ్యక్షుడు, ఆయన అనుచరులు పెడుతున్న పోస్టులు కామెడీగా ఉన్నాయనే భావనలు వ్యక్తమౌతున్నాయి.

# ఈ సారైనా టిడిపి నిలబడుతుందా

(మొదటి పేజీ తరువాయి..)

నిలబడుతుందని వారంతా ఆశిస్తున్నారు. అధిష్ఠానంవైపునుంచి మాత్రం ఎలాంటి జవాబు ఉండదు. వీళ్ళ పరిస్థితి ఎలా తయారయిందంటే ఒక్క మాట చెప్పుకోవాలి. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ సహకారంతో టిడిపి నుంచి మెచ్చా.నాగేశ్వరరావు విజయం సాదించడం, కొన్నాళ్ళ తరువాత నాటి అధికారి బిఆర్ఎస్‌లో చేరడం అందరికీ తెలిసిన విషయమే. ఆ ఎలక్షన్లో టిడిపి గెలిచినా ఆ క్యాడర్ కి న్యాయం జరగలేదు. సరే.,2023 లో కాంగ్రెస్ అబ్యర్థి జారె కి టిడిపి మద్దతిచ్చి 2018 నాటి రుణం తీర్చుకున్నది. ఇప్పుడూ వీరిది "పేగు ఎడమే". తృతీయ శ్రేణి పాత్రే మిగులుతున్నది. వీరికి ఏదైనా కావాలన్నా నేరుగా అడిగి చేయించుకునే స్వేఛ్ఛ సహజంగానే ఉండదు.,లేదుకూడా. అలా అని తెలుగుదేశాన్ని వదిలేసి మరో పార్టీ పంచన చేరేందుకు మనసుని చంపులేకపోతున్నారు. తెలంగాణాలో దుకాణం మేసేశామని అధికారికంగా ప్రకటిస్తే బహుశా ఈ క్యాడర్ ఆ దారి చూసుకుంటారేమో. ఆ పనీ చేయడంలేదు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో పార్టీ గత వైభవం**

ఖమ్మం పార్లమెంట్ నుంచి చాలా తక్కువసార్లు తెలుగుదేశం పోటీ చేసినా.,ఓటింగ్ శాతం గణనీయంగా సాధించి ద్వితీయ స్థానంలో నిలబడ్డ విషయాన్ని గమనించాలి. 1971నుంచి2019 వరకూ జరిగిన 13 ఎన్నికల్లో ఏకంగా 9 సార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఐతే ఈపార్లమెంట్ బరిలో తెలుగుదేశం ది ఒక విచిత్ర పరిస్థితి. పార్టీ పుట్టిన నాటినుంచీ నేటిదాకా జరిగిన పరిణామాలను గమనిద్దాం. పార్టీ ఉద్భవించిన తరువాత జరిగిన మొదటి ఎన్నికలో అంటే 1984లో టిడిపి పార్టీ పోటీ చేయలేదు. తరువాత 1989.,1991.,1996.,1998.,పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి. కమ్యూనిస్టులకు సీటు అప్పగించి మద్దతు పలికింది తెలుగుదేశం. తొలిసారిగా 1999 లో తొలిసారిగా మద్దినేని బేబీ స్వర్ణకుమారిని టిడిపి నిలబెడితే.,సరే గెలవలేకపోయినా 3లక్షల20వేల198 ఓట్లను సాధించింది. కాంగ్రెస్ అబ్యర్థిని రేణుకా చౌదరి విజేతగా నిలిచారు. ఆ తరువాత 2004లో జరిగిన ఎన్నికలో టిడిపి నామా నాగేశ్వరరావుని నిలబెట్టింది. ఈయనకు 4లక్షల9వేల159 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అబ్యర్థిని రేణుకాచౌదరికి 5లక్షల18వేల47ఓట్లు సాధించి గెలిచారు. ఐతే 2009 లో జరిగిన ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం నుంచే నిలబడ్డ నామా నాగేశ్వరరావుకి 4లక్షల69వేల368 ఓట్లు.,కాంగ్రెస్ అబ్యర్థిని రేణుక కి 3లక్షల44వేల920 ఓట్లు మాత్రమే రావడంతో తొలిసారిగా తెలుగుదేశం ఎంపి సీటు సాధించింది. 2014లో వైఎస్ఆర్‌సిపి అబ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతిలో టిడిపి ఓడినప్పటికీ 4లక్షల10వేల230 ఓట్లు వచ్చాయి. ఇక 2019 ఎన్నికల నాటికి ఆయన టిఆర్ఎస్‌కి వెళ్ళి అక్కడినుంచి నాలబడి గెలిచారు. ఇంతకీ ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తున్నదంటే ఖమ్మం పార్లమెంట్ బరిలో తెలుగుదేశం పార్టీకి కనిష్ఠంగా 3లక్షలనుంచి గరిష్ఠంగా 4లక్షలకు పైగా ఓట్లు ఉన్నాయి. అందువల్ల ఇంత ఓటింగ్ శాతాన్ని చేతుల్లో పెట్టుకుని మరి ఈ పార్టీకి ఇదేం పరిస్థితో అంతుపట్టడంలేదు.

# బీఆర్ఎస్ పగ్గాలు ఎవరికి ...?!

ప్రభాతవార్త, భద్రాచలం :

భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వైఖరితో ఆ పార్టీ అధిష్టానం అయోమయానికి లోనవుతోంది. తెల్లం కాంగ్రెస్‌లోకి దూకడం ఖాయమన్న సంకేతాలతో పార్టీ అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలో భద్రాచలం నియోజకవర్గంలో పార్టీ పగ్గాలు ఎవరికి అప్పచెప్పాలన్న కసరత్తులు జరుగుతున్నాయి. సీపీఐ నుంచి టీఆర్ఎస్‌లోకి వచ్చిన సీనియర్ నేత రావులపల్లి రాంప్రసాద్, పార్టీలో మొదటి నుంచి ఉన్న మానే రామకృష్ణ పేర్ల పరిశీలిస్తున్నట్లు సమాచారం. శనివారం చర్లలో బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశం జరగనుందని తెలిసింది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధు తదితరులు హాజరవుతున్నట్లు సమాచారం. పార్టీలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది.

**–బీఆర్ఎస్ పగ్గాలు ఎవరికో ...**

భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో తొలిసారిగా గులాబీ జెండా రెపరెపలాడింది. బీఆర్ఎస్ తరుపున డా.తెల్లం వెంకట్రావు ఎమ్మెల్యేగా గెలుపొందారు. అక్కడి వరకు బాగానే ఉన్నా అనంతర పరిణామాలు బీఆర్ఎస్‌ను ఉక్కిరిబిక్కిరికి లోను చేస్తున్నాయి. డా.తెల్లం ఇటీవల కాలంలో తెలంగాణ సీఎం పర్యటనలో పాల్గొనడం, తెలంగాణ ప్రభుత్వ పెద్దలతో టచ్‌లో ఉండడం, బీఆర్ఎస్ అధిష్టానం సమావేశాలకు హాజరు కాకపోవడం తదితర సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్‌ను తెల్లం వీడడం ఖాయమన్న సంకేతాలు వెలువడిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధిష్టానం కూడా ప్రత్యామ్నాయం కోసం కసరత్తులు ప్రారంభించినట్లు సమాచారం. భద్రాచలం బీఆర్ఎస్ పగ్గాలు చురుకైన వ్యక్తికి అప్పగించే పనిలో ఉన్నట్లు తెలిసింది. ఈ క్రమంలో సీపీఐ పార్టీ నుంచి ఇటీవల బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చిన రావులపల్లి రాంప్రసాద్, టీఆర్ఎస్ ఉద్యమ నేత మానే రామకృష్ణ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. రాంప్రసాద్ సీపీఐ పార్టీలో సీనియర్ నేతగా పనిచేశారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఒంటి చేత్తో రాజకీయాలను శాసిస్తారు అన్న పేరు కూడా ఉంది. మానే రామకృష్ణ వీఆర్‌వోగా పనిచేస్తూ తన ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచి ఓటమి చెందారు. అనంతరం రెండు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్ టిక్కెట్ ఆశించినప్పటికి సాధ్యం కాలేదు. అయినా పార్టీనే అంటిపెట్టుకుని ఉన్నారు. బీఆర్ఎస్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జ్ పదవి రావులపల్లికి వస్తుందా ...? లేక మానేకు వస్తుందా ...? అన్నది వేచి చూడాల్సిందే. వీరు ఇరువురు కాకుండా మరి ఎవరినైనా తెరపైకి తెస్తారా ..? అన్నది ప్రశ్నార్ధకంగా మారింది. శనివారం చర్లలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తదితరులు హాజరవుతున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో పార్టీ దిద్దుబాటు చర్యలకు పూనుకుంటారని తెలిసింది. అయితే ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు హాజరవుతారా .. లేదా .. అన్నది చర్చనీయాంశమైంది. సమావేశానికి తెల్లంకు ఆహ్వానం ఉందని సమాచారం.

## తుమ్మలనగర్ గిరిజనులకు పోడు పట్టాలు,
# మంచినీటి సౌకర్యం కల్పించండి

### సిపిఐ నేత దండు

*సత్తుపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:* సత్తుపల్లి మండలం, చెరుకుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుమ్మల నగర్ గిరిజనులకు మంచినీటి సౌకర్యం లేక గత కొన్ని రోజుల నుండి త్రాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదని, అదే విధంగా ఇదే గ్రామంలో పోడు కొట్టుకొని వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వకుండా అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని సిపిఐ జిల్లా నాయకులు దండు ఆదినారాయణ ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. అదే విధంగా గ్రామంలో 36 కుటుంబాలు నివాసం ఉంటున్నారని, వీరందరికీ ఇందిరమ్మ పథకంలో అవకాశం కల్పించాలని, 30 ఏళ్లగా పోడు కొట్టుకొని 110 ఎకరాల భూముల్లో పంటలు



వేసుకొని సాగు చేస్తున్నామని, ఈ భూములకు పట్టాలు ఇవ్వకుండా ఫారెస్టు అధికారులు అడ్డ తగులుతున్నారని దండు ఆదినారాయణ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ళు, పోడు పట్టాల గురించి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని, అదే విధంగా మంచినీటి సమస్య తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే డా. రాఘమయి గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, గద్దం కృష్ణయ్య, గద్దం రాజులు, మడకం భద్రమ్మ, తాటి వెంకటేశ్వర్లు, తాటి కుమారి, తాటి రమేష్, నాగలక్ష్మీ, తాటి రాజ్యమ్మ, వెంకటమ్మ, నాగలక్ష్మీ, సీతమ్మ,దారం రాజు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ ఫలాలు

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

*పినపాక, మార్చి 15, ప్రభాతవార్త:* తెలంగాణలో నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఆరు గ్యారంటీల రూపంలో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందించడం జరుగుతుందని నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆయన ఏడూళ్ల బయ్యారం, మల్లారం పచాయతీల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను అందించడం జరుగుతుందన్నారు. మారుమూల గిరిజన



గ్రామాల్లో సైతం ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణం, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల రూపాయల ఉచిత వైద్యసాయం, మహిళ పేరు మీద ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పంపిణీ, మరెన్నో సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో మరెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, ఎంపిడిఓ రామకృష్ణ, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రెనాల్ట్, డిఇ, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు, బాలకృష్ణ, వీరభద్రం, వైసిపి కంది సుబ్బారెడ్డి, ఎంపిటిసి గొంది శిరోమణి, మాజీ సర్పంచులు తోలెం కళ్యాణి, కొమరం రాధాబాయి, నారాయణ, సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పేరంవెంకటేశ్వర్లు, కస్తూరి లింగయ్య, శాఖమూడి సురేందర్, పొనుగోటి చంద్రరావు, కొమరం రాములు, జాడి శ్రీరాములు, కొమరం వెంకటేశ్వర్లు, పడిగ భద్రి, సాయి, రామనాథం చంటి, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పోషణలోపం లేని సమాజాన్ని తయారు చేయాలి

### -లక్ష్మీనగరం అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు సీమంతాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలో లక్ష్మీనగరం2 అంగన్‌వాడీ కేంద్రం వద్ద గర్భిణి స్త్రీలకు శుక్రవారం సీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసన్న, అక్షరాభ్యస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీడీపీవో నవ్యశ్రీ మాట్లాడుతూ .. పిల్లలకు





పరిశుభ్రమైన త్రాగునీరు, పోషకాహారం కలిగి ఉన్న మిలెట్స్ అందించాలని, రోజువారి భోజనంలో చిరుధాన్యాలు వాడకం వల్ల పోషణలోపం లేని ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయవచ్చునని ఆమె తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీలు, బాలింతలు చిన్నపిల్లలకు కొర్రలతో పరమాన్నం తయారు చేసి పంచారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు సహానా, మౌనిక, లక్ష్మీదేవి, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* దుమ్ముగూడెం మండల పరిధిలోని తూరుబాక గోదావరి ఇసుక ర్యాంపులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని, గతంలో డంపింగ్ చేసి అనుమతులు లేకుండా తరలిస్తున్న ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంధ మండల కార్యదర్శి దాసరి సాయన్న డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. తూరుబాక ఇసుక



ర్యాంపు వద్ద అనుమతులు ముగిసిపోయి నిల్వ ఉంచిన ఇసుకను కొందరు అక్రమంగా తరలించడాన్ని ఆయన ఖండించారు. సహజ సంపదను అధికారులు కాపాడాలని, లేనిచో సీపీఐ(ఎం.ఎల్) ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కొండా చరణ్, మునిగల శివ, భద్రం తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

*నేలకొండపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:*



పైనంపల్లి గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సామల వెంకటరమణ అనే మహిళకు తీవ్రంగా గాయాలైనాయి. నేలకొండ పల్లి గ్రామంకు చెందిన సామల వెంకటరమణ అనే మహిళ భర్తతో కల్సి బైక్ పై కోదాడలో ఒక ఫంక్షన్‌కు వెళ్ళి తిరిగి నేలకొండపల్లికి వస్తున్నారని గ్రామస్తులు చెప్పారు. పైనంపల్లి గ్రామం వద్ద రోడ్డు పైన గల స్పీడ్ బ్రేకర్‌కు బైక్ బలంగా ఢీకొనడంతో వెనుక కూరున్న వెంకటరమణ క్రింద పడటంతో తలకు తీవ్రంగా గాయాలైనాయి. తీవ్రంగా గాయపడిన వెంకటరమణను నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి వైద్యులు ప్రాథమిక చికిత్సలు చేసి మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు.

## ఎస్పీని సన్మానించిన జిల్లా మాలమహానాడు నాయకులు



*కొత్తగూడెం క్రైం, మార్చి 15 - ప్రభాతవార్త:* జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. మద్యం సిండికేట్, గంజాయి దందా, మట్కా దందాలపై దృష్టి సారించాలని, జిల్లాను మద్యం సిండికేట్, గంజాయి, మట్కా దందా రహిత జిల్లాగా మార్చాలని వివిధ సమస్యలపై మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. వీటిపై ఎస్పీ సానుకూలంగా స్పందించారరన్నారు. ఈ కార్యక్రమంలో బడికెల పుష్పలత, కొచ్చర్ల కమలారాణి, రమాదేవి, గంధం కల్పన, వసుంధర, పగిడిపల్లి శ్రీకాంత్, మూర్తి, వెంకటేష్ పాల్గొన్నారు.

## పేటలో నాలుగుచోట్ల దొంగతనాలు

*అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:* అశ్వారావుపేట పట్టణంలో గురువారం అర్ధరాత్రి, శుక్రవారం





తెల్లవారుజామున సమయాల్లో నాలుగు చోట్ల దొంగతనాలు జరిగాయి. పట్టణంలోని జంగారెడ్డిగూడెం రోడ్‌లో మూడు కిరాణా దుకాణాల్లో, ఒక కూరగాయల దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తి తలుపులు పగులగొట్టి లోపలకు ప్రవేశించి క్యాష్ పెట్టిలో గల నగదును ఎత్తుకుపోయారు. బాధితులు పోలీస్‌లకు ఫిర్యాదు చేయగా శుక్రవారం క్లూస్‌టీమ్‌తో తనిఖీలు నిర్వహించారు. కాగా మండల వ్యాప్తంగా వరుసగా దొంగతనాలు చోటు చేసుకుంటున్న క్రమంలో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. గురువారం మండలంలోని జగన్నాధపురం గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరగ్గా, పట్టణంలోని హోండా షోరూమ్‌లో నాలుగు రోజుల క్రితం తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. ఈ క్రమంలో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పోలీస్ యంత్రాంగం నిఘాను పటిష్టం చేయాలని కోరుతున్నారు.




## నర్సాపురం ఏబీపీఎంకు సన్మానం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం సబ్‌పోస్టు ఆఫీసు పరిధిలో ఉన్న నర్సాపురం బ్రాంచ్ పోస్టాఫీసులో ఏబీపీఎంగా పనిచేసిన వెంగళప్రవీన్‌కుమార్‌రెడ్డిని పలువురు పోస్టల్ అధికారులు శుక్రవారం సన్మానించారు. నర్సాపురం ఏబీపీఎంగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ 2023లో జరిగిన ఎంపీఎస్ డిపార్టుమెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణుడై హైద్రాబాద్ హెచ్ఆర్‌వో యూనిట్ డివిజన్ నందు ఎంపీఎస్‌గా ప్రమోషన్ పొందడాన్ని వారు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. పలువురు పోస్టల్ సిబ్బంది శాలువాతో ఆయనను సన్మానించి ఉద్యోగ రీత్యా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రమోషన్‌పై వెళ్తున్న ప్రవీన్‌కుమార్‌రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పోస్టుమాస్టర్ ఎన్.ప్రసాదరెడ్డి, ఎంపీఎస్ పూర్ణ, దుర్గ,మెయిన్ వర్సెస్ గోపాల్‌రావు, దుర్గాప్రసాద్, పోస్టల్ సిబ్బంది వీర్రాజు, కోటిరెడ్డి, సాగర్, శ్రీను, పలువురు జీడీఎస్ సిబ్బంది, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐటీసీ పీఎస్‌పీడీ యాజమాన్య ఔదార్యం

### -రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే

### నిత్యాన్నదానానికి 25 క్వింటాల బియ్యం వితరణ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి ఐటీసీ పీఎస్‌పీడీ యాజమాన్యం 25 క్వింటాళ్ళ బియ్యాన్ని వితరణగా అందజేశారు. వచ్చే నెల ఏప్రిల్ 17 తారీఖున శ్రీరామనవమి, 18వ తారీఖున పట్టాభిషేకాన్ని పురస్కరించుకుని బియ్యాన్ని వితరణగా అందజేసినట్లు ఐటీసీ పీఎస్‌పీడీ బాధ్యులు చెంగల్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐటీసీ యాజమాన్యం దేవస్థానానికి బియ్యం అందజేస్తు న్నట్లు తెలిపారు. అదేవిధంగా దేవస్థానానికి పలు విధాలుగా ఐటీసీ యాజమాన్యం సహాయ సహాకారాలు అందజేస్తున్నందుకు వారికి అభినం దనలు తెలిపారు. ఐటీసీ ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షిరాం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

బహుజన రాజ్యాధికార పితామహుడు కాన్షిరా అని మహాజన సోషలిస్టు పార్టీ (ఎమ్మెస్పీ) నాయకులు ఉద్ఘాటించారు. శుక్రవారం కాన్షిరాం 90 జయంతి సందర్భంగా ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా పెరియార్ కాన్షిరాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు కొప్పుల తిరుపతి, కొమ్మ గిరి వెంకటేశ్వర్లు, కోట ప్రభాకర్, బొక్క రాంబాబు, మేడ్చెర్ల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో వేములవాడ ఈవో కృష్ణప్రసాద్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం వేములవాడ కార్యనిర్వహణాధికారి డీ.కృష్ణప్రసాద్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## బీజేపీ యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా ములిశెట్టి నిఖిల్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*



భారత జనతా పార్టీ యువ మోర్చా భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శిగా భద్రాచలంకు చెందిన ములిశెట్టి నిఖిల్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ నియమించారు. నియామక పత్రాన్ని శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలోని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కే.వంశీకుమార్ చేతులమీదుగా నిఖిల్ అందుకున్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ .. తన నియామ కానికి సహకరించిన పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన సహాయ శక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగాల భర్తీకై ధరఖాస్తుల ఆహ్వానం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

సమీ కృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో గల నిరుద్యోగ గిరిజన యువత సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి నోటిఫికేషన్‌లో గల మేనేజ్‌మెంట్ ట్రైనీ, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్, జూనియర్ ఫారెస్టు ఆఫీసర్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ అండ్ సబ్ ఓవర్ సిర్ ట్రైనీ గల పోస్టులకు ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన నిరుద్యోగ యువతకు పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు కలదని, కేవలం ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.100 మాత్రమే చెల్లించాలని, విద్యార్హత, పోస్టుల వివరాలు వయో పరిమితి మిగతా వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్‌సీసీఎల్‌మైన్స్.కమ్ వెబ్‌సైట్ నందు సందర్శించి అర్హత గల యువత ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంల లోపు ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

## ఘనంగా కాన్షిరాం 90వ జయంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షిరాం 90వ జయంతి వేడుకలు దుమ్ముగూడెం మండల దబ్బనూతుల గ్రామంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు సరియం భీం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలను చైతన్యం చేయడంలో పోరాట పటిమను చూపిన మహాయోధుడు కాన్షిరాం అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, సోందె జానకిరాం, కల్లూరి బాలు, సోందె కృష్ణ, సుమన్, కరీం, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కరకట్ట పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు జరుగుతున్నటువంటి కరకట్ట పనులను స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఆయన వెంట మండల ఉపాధ్యక్షుడు రత్నం రమాకాంత్, ఎం.డీ.నవాబ్, నర్రా రాము, యూత్ అధ్యక్షుడు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, ఉపాధ్యక్షుడు పుల్లగిరి నాగేంద్ర, కావూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ఫలితాలలో బ్రిలియంట్ విద్యార్థుల ప్రభంజనం




*సారపాక, ప్రభాతవార్త :*

బూర్గంపహాడ్ మండలంలోని బ్రిలియంట్ విద్యార్థులు గురువారం ప్రకటించిన జాతీయ స్థాయి సైనిక్ స్కూల్ ఫలితాలలో మరొకసారి చరిత్ర సృష్టించారు. జీ.ఋత్వీక్‌రామ్, యూ.జయభార్గవ్, పీ.దీపక్‌సాయి, శ్రీరామ్‌తేజ్, ఏ.పృథ్వీసాయిచరన్‌రెడ్డి, కే.నేత్రనిఖిల్, ఎస్.అజయ్‌కుమార్, ఎల్.గౌతమ్‌లు సారపాక కీర్తి పతాకాన్ని మరొకసారి ఎగురవేశారు. ఈ విద్యార్థులకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాధించిన విజయాన్ని ఉద్దేశించి బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బీఎన్ఆర్ మాట్లాడుతూ .. ప్రతి సంవత్సరం సైనిక్ స్కూల్, నవోదయలో సీట్లు సాధించడం బ్రిలియంట్ స్కూల్ ఆనవాయితీగా వస్తుందని, ఇలానే మున్ముందు కూడా సీట్లు సాధిస్తామని తెలియజేశారు. ఈ విజయానికి సహకరించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ .. అతి సాధారణ మారుమూల గ్రామాల నుంచి మా పిల్లలను సైతం జాతీయ స్థాయి వంటి పోటీ పరీక్షలకు పంపించి నవోదయ సైనిక్ స్కూల్‌లో సీట్లు సాధించి పిల్లల ఉన్నతికి దోహదపడుతున్నందుకు బీఎన్ఆర్ ఎంతగానో కృషి చేశారని ప్రశంసించారు. సైనిక్ స్కూల్‌లో సీట్లు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

*చర్ల, ప్రభాతవార్త :*

చర్ల మండలం ఆర్.కొత్తగూడెం గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ సాహెబ్ 90వ జయంతి వేడుకలను బీఎస్పీ మండల అధ్యక్షుడు కూరపాటి వీర్రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ .. బహుజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలుపుకుని ఓట్లు మావి సీట్లు మీవా ఇకపై చెల్లదు అంటూ నినదించి రాజ్యాధికారాన్ని సాధించి పేద వర్గాల నుంచి వచ్చిన మాయావతిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టిన గొప్ప దార్శనికుడు కాన్షీరాం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఆయన స్ఫూర్తితో, డా.ఆర్.ఎస్.ప్రవీన్‌కుమార్ నాయకత్వంలో పోరాడి రాజ్యాధికారాన్ని సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తోటమళ్ళ శ్రావణ్, ఏసూటి సందీప్, బట్టా మధు, చినిగిరి పవన్, దేగల నవీన్, ఏనూటి దేవానందం, ఏనూటి ప్రవీన్, తదితర బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పది విద్యార్థుల వీడ్కోలు

**మధిరరూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** మధిరలోని భరత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ శీలం వెంకటరెడ్డి, మునిసిపల్ వైస్‌చైర్మన్ విద్యాలత మాట్లాడుతూ 18వతేదీ నుంచి ప్రారంభం కానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరిచి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపించిన విద్యార్థులకు



బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ జింకల కోటేశ్వరరావు, ఉమా, డీన్ రవీందర్‌రెడ్డి, స్రవంతి, నాగరాజు,



అజీమ్, పాషా, గణేష్, రమేష్, హెప్సిబా, శశికళ, రాజేశ్వరి, పద్మ, రాజ్యలక్ష్మీ, స్వాతి, భాస్కర్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## రైల్వే డిఆర్ఎంకు వినతి పత్రం



**బోనకల్, మార్చి 15, ప్రభాతవార్త** నూతనంగా ఏర్పాటు చేసిన మూడో రైల్వే లైన్ తనిఖీల్లో భాగంగా శుక్రవారం బోనకల్ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన సికింద్రాబాద్ డివిజన్ మేనేజర్ భర్తేష్ కుమార్ జైన్‌ను బోనకల్ మండల అఖిల పక్ష నాయకులు కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. మండల కేంద్రంలో రైల్వే ప్లైఓవర్ నిర్మించడం వల్ల ఇటువైపు నివసిస్తున్న ప్రజలు ఖమ్మం బస్టాండ్ వైపు వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్లు వెళ్లవలసి వస్తుందని, కావున తమకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. బోనకల్ ప్రాంతం నుంచి పెనుగంచిప్రోలు లక్ష్మి తిరుపతమ్మ దేవాలయం తిరుమలగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వేదాద్రి ముత్యాల దేవస్థానాలు నెమలి కృష్ణుడి దేవాలయాలకు దూర ప్రాంతాల నుంచి భక్తులు ఇక్కడి నుంచి ప్రయాణం కొనసాగిస్తుంటారని, వ్యాపారస్తులు, మరియు వైద్య విద్య నిమిత్తం హైదరాబాద్‌లాంటి పట్టణాలకు వెళ్లాల్సి వారు శాతవాహన, ఇంటర్ సిటీ లాంటి ఎక్స్‌ప్రెస్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తమ స్టేషన్‌లో శాతవాహన, ఇంటర్ సిటీలను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు గుగులోత్ పంతు, కాంగ్రెస్ నాయకులు కోటా వెంకటేశ్వర్లు, పర్సనబోయిన వీరభద్రం, ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లబోతుల గోపి, రంగా జనార్ధన్, స్థానికులు పాల్గొన్నారు.

## తమ్మారపు సక్కుబాయికి పలువురి పరామర్శ



**బోనకల్, మార్చి 15, ప్రభాతవార్త** మండల పరిధిలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన తమ్మారపు సక్కుబాయిని సిపిఎం నాయకులు శుక్రవారం పరామర్శించారు. సక్కుబాయి నెలరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్య ఆస్పత్రిలో చికిత్స పొంది కోలుకుని ఇంటికి రావడంతో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావులు పరామర్శించారు. ఆరో ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి తుళ్లూరి రమేష్, వల్లంకొండ సురేష్, కోట కాటయ్య, కళ్యాణపు బుచ్చయ్య, పసుపులేటి వెంకటి, సిపిఎం సీనియర్ నాయకులు ఏసుపోగు బాబు తదితరులు ఉన్నారు.

## ప్లైఓవర్ బ్రిడ్జికి అనుమతి ఇవ్వాలి
## రైల్వే ఆర్ఎంకు పాతర్లపాడు వాసుల వినతి



**చింతకాని, మార్చి 15, ప్రభాతవార్త** చింతకాని మండలంలో 113 రైల్వే గేట్‌పైన ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని రైల్వే రీజినల్ మేనేజర్‌కు పాతర్లపాడు వాసులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రైల్వే మూడో లైన్, అండర్ బ్రిడ్జి, సిగ్నల్ సిస్టమ్ పరిశీలనకు పాతర్లపాడు 113 గేటును మేనేజర్ పరిశీలించారు. తాజీ మాజీ సర్పంచ్ కాంద్ర పిచ్చయ్య, మాజీ సర్పంచ్ తేలుకుంట్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులు,గ్రామస్తులు కలిసి పాతర్లపాడు 113 గేటు వద్ద రైల్వే ప్లైఓవర్ బ్రిడ్జి రైల్వే క్వార్టర్సు నుంచి పాతర్లపాడు ఎస్సీ కాలనీ వరకు నిర్మించాలని, అంతేకాకుండా రోడ్డుకు ఎడమ పక్కన డ్రైనేజీ వాల్ మంజూరు చేయాలని, నాగులవంచ రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ దగ్గర ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించాలని, రెండు వైపులా ప్లాట్ ఫారం మీద ప్రయాణీకులు నడిచేందుకు వంతెన నిర్మించాలని వారు కోరారు. అదేవిధంగా పాతర్లపాడు నుంచి ట్రిబుల్ వన్ అండర్ బ్రిడ్జి వరకు రైల్వేహద్దులో కిలో మీటరు వరకు రోడ్లు మంజూరుకు అనుమతి ఇవ్వాలని గ్రామస్తుల తరుపున ఈ సమస్యలపై మెమోరాండం డిఆర్ఎంకు అందజేశారు. ఈ సమస్యలపై డిఆర్ఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసిన సురక్ష వెల్ఫేర్ సొసైటీ



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం పరీక్ష సామాగ్రిని సురక్ష వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అందజేశారు. విద్యార్థులు పరీక్షా సమయంలో ఇబ్బందులు పడకుండా పరీక్షలకు కావాల్సిన ప్యాడ్‌లు, పెన్నులు, పెన్సిల్‌లు, రబ్బర్, షార్ప్‌నర్, స్కేల్, కంపాక్స్‌లు 30 మంది విద్యార్థులకు అందజేసినట్లు సొసైటీ వ్యవస్థాపకుడు గుదిగుండ్ల రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆపద కాలంలో అభాగ్యులకు అండగా ఉంటామని అన్నారు. రానున్న రోజుల్లో సొసైటీ తరుపు నుంచి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని, పేద ప్రజలకు, బడుగు, బలహీన వర్గాలకు తమ వంతు సహాయం చేయడంలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సొసైటీ సభ్యులు తోకల రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ నామా జన్మదిన వేడుకలు



**మధిరరూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక వినాయకుడి గుడితోపాటు, జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నామా పేరుమీద పూజలు నిర్వహించారు. అనంతరం మధిరలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, పల్లపోతు వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్, నాయకులు అరిగే శ్రీనివాసరావు, తాళ్లూరి హరీష్‌బాబు, రంగిశెట్టి కోటేశ్వరరావు, చావా వేణు, కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, జేవీ.రెడ్డి, కొఠారి రాఘవరావు, గద్దల రాజా, నాని, వేల్పుల శివ, కపిలవాయి జగన్ బత్తుల శ్రీనివాసరావు, నాగులవంచ రామారావు, పురిశా శ్రీను, అబ్దుల్ ఖురేషీ పాల్గొన్నారు.

## కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం



**మధిరరూరల్, మార్చి 15, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేయటాన్ని హర్షిస్తూ శుక్రవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కమ్మసంఘం ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కేక్‌ను టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ నాయకుడు పారుపల్లి విజయ్‌కుమార్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్మ కార్పొరేషన్ ఏర్పాటుచేసినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్, కమ్మసంఘం నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను సన్మానించిన రైతులు

**బోనకల్, మార్చి 15, ప్రభాతవార్త**



ఇనాం భూములు పట్టాలు అందజేసినందుకు గాను రైతులు కలెక్టర్ వి.పి.గౌతమ్‌కు సన్మానించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో ఎస్సీలకు చెందిన 36 ఎకరాల ఇనాం భూమికి 60 సంవత్సరాలుగా ఎటువంటి హక్కు లు లేవని, దాని విషయమై 2022 లో బోనకల్ జడ్పిటిసి సుధీర్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. ఆ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో ప్రత్యేక దృష్టి సారించి ఆ 36 ఎకరాలకు పట్టాపాస్ పుస్తకాలు ఇప్పించారు. అందుకు కృతజ్ఞతగా రైతులు గురువారం సాయంత్రం కలెక్టర్‌ను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ జడ్పిటిసి మోదుగు సుధీర్‌బాబు, రైతులు తాటికొండ అచ్చయ్య, జయరాజు, కిరణ్, దావీదు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15 - ప్రభాతవార్త:*
జిల్లా రెవెన్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డైరీని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆవిష్కరించారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఆమె చేతుల మీదుగా దీన్ని ఆవిష్కరించి అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవీంద్రనాథ్, ఆర్డీవోలు మధు, దామోదర్, కలెక్టరేట్ ఏవో గన్యా, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఇడ్లీబండి వ్యాపారి కుటుంబానికి ఆర్థికసాయం



*కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:*
పట్టణంలో ఇడ్లీబండి నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి కుటుంబానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆసరాగా నిలిచించారు. సదరు పేద కటుంబం ఇటీవల కుటుంబ పెద్దకు ఊపిరి తిత్తుల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స అందుకున్నారు. అయితే ఆస్పత్రి బిల్లులు కట్టలేక కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్‌ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసకున్న లక్ష్మీదేవిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదుకునేందుకు ముందుకొచ్చారు. తెల్లాకుల డైమండ్‌రావు, కూరా శ్రీధర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్యవైశ్యులు అందరూ సహాయం కోరగా రూ.30 వేలు అందించారు. వీటిని సదరు వ్యక్తి కుమారుడికి అందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర, వందనపు రాము, జగన్నాథం, మోహన్‌రావు, సంతోస్, ఎస్‌ఎస్‌వీ నగర తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు కృషితో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

*కొత్తగూడెం అర్బన్, మార్చి 15 - ప్రభాతవార్త:*



జిల్లా మాలమహానాడు కృషితో రామవరం సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పా టు చేయడం హర్షణీయమని జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ అన్నారు.

## పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగులకు యూనిఫాం పంపిణీ



*కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:*
జిల్లాప్రజా పరిషత్ పరిధిలో పనిచేస్తున్నటువంటి పంచాయతీరాజ్ నాల్గో తరగతి ఉద్యోగులకు 2020-21 సంవత్సరానికి ప్రభుత్వం ఉచితంగా



అందిస్తున్న యూనీఫాం బట్టలను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, జెడ్పీ సీఈవో ప్రసూనరాణిలు జెడ్పీ కార్యాలయంలో పంపిణీ చేశారు. ఉద్యోగులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న యూనీఫాం బట్టలను సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో పనిచేసి అధజకారుల దగ్గర మంచి పేరు, గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో, సూపరింటెండెంట్, సబార్డినేట్స్ పాల్గొన్నారు.

## దేవయ్యకు కార్పోరేషన్ చైర్మన్ ఇవ్వాలి



*చంద్రుగొండ, మార్చి 15 - ప్రభాతవార్త:*
మున్నూరుకాపు కార్పోరేషన్ చైర్మన్ పదవిని కొండా దేవయ్యకు ఇవ్వాలని సంఘం మండల అధ్యక్షుడు రామిశెట్టి సైదయ్య డిమాండ్ చేశారు. పోకలగూడెం గ్రామంలో శుక్రవారం సంఘం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాపు కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. అయితే కాపు కులస్తుల సమస్యలను నిరంతరం పోరాటాలు చేసిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవయ్యకు కార్పోరేషన్ చైర్మన్ పదవిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెలగల మధు, గాజుల ప్రసాద్, ఆర్. రాము, బ్రహ్మం, పాలెపు వెంకటేశ్వర్లు, గాదె రామకృష్ణ పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ



*చంద్రుగొండ, మార్చి 15 - ప్రభాతవార్త:*
మండలంలోని తిప్పనపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎంపీటీసీ లంకా విజయలక్ష్మీ భూమిపూజ చేశారు. పాఠశాల బజార్‌లో సీసీ రోడ్డు నిరఅ్మణానికి ఎంపీ గ్రాంట్ ద్వారా రూ.5 లక్షలు మంజూరయ్యాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చా కుమార్, గాదె లింగయ్య, ఎస్డీ గఫార్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా 62వ వరల్డ్ కన్స్యూమర్ డే



*లక్ష్మీదేవిపల్లి, మార్చి 15 - ప్రభాతవార్త:*
62వ వరల్డ్ కన్స్యూమర్‌డేని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని చాతకొండలో ఉన్న సాయిరాం ఫంక్షన్ హాల్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా చైర్మన్ పుడారి శానయంకుమార్‌ని కన్స్యూమర్ రైట్స్





వ్యవస్థాపకుడు సాయి రమేష్, రాష్ట్ర చైర్మన్ నాగుబండి రమేష్, మల్లెల ఉషారాణిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా వినియోగదారుల హక్కుల సంరక్షణ విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతీ వస్తువుపై వ్యాపారుల దగ్గర నుంచి బిల్లులు తీసుకునే విధంగా ప్రజలను చైతన్య పర్చాలని అన్నారు. వినియోగదారులు నాణ్యమైన వస్తువులు పొందలేకపోతే కన్స్యూమర్ కోర్టును ఆశ్రయించవచ్చని, వాటి ద్వారా న్యాయం పొందే అవకాశంపై ప్రజలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్‌గా ఎన్నుకోబడిన పుడారి శ్యాంకుమార్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో వాసంతి, నాజియా, లింగేష్, చంద్రకళ, రూత్, గాజుల రాజు, ఇమాం తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*
దుమ్ముగూడెం సబ్ స్టేషన్ మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన




*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 15 - ప్రభాతవార్త:*
స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ క్రైం సీఐ జితేందర్, శ్రావణ్‌కుమార్‌లు పాల్గొని మాట్లాడారు. విద్యార్థినులకు సమాజంలో జరుగుతున్న చెడు, అసలు వాస్తవాలు, సైబర్ నేరాలు జరుగుతున్నతీరు, వాటిని ఎలా నివారించాలనే వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వైస్ ప్రిన్సిపాల్ యశోద, కో ఆర్డినేటర్ సుష్మిత పాల్గొన్నారు.

## మన నడవడికే మనకు మనుగడ



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 15 - ప్రభాతవార్త:*
మన నడవడికే మనకు మనుగడ అని ఏరియా జీఎం శాలెంరాజు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం ప్రభుదయాళ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏరియా జీఎం పాల్గొని మాట్లాడుతూ... సచ్చీలత, మంచినడవడి, ప్రవర్తనలే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడతాయన్నారు. రామవరం ప్రభుత్వ పాఠశాలలోనే చదివి క్రమశిక్షణతో ఈ స్థితిలో ఉన్నానని తెలిపారు. కష్టపడి చదివితే కష్టాలన్నీ తీరుతాయన్నారు. పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకలవ్య సీబీఎస్ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 15 - ప్రభాతవార్త:*
ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోసం ఈ నెల 22వ తేదీ వరకు ఆన్‌లైన్ ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాల్వంచ ఈఎంఆర్‌ఎస్ ప్రిన్సిపాల్ కే.స్వర్ణలత ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు ఆరవ తరగతి ప్రవేశం కోసం తప్పకుండా ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కటి డార్మెటరీ పసందైన భోజనశాల, క్రీడా ప్రాంగణం, విజయవాడ హైవేకు దగ్గరగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు ఈ ప్రకటన ద్వారా తెలియజేస్తున్నామన్నారు.

## ఘనంగా పోషకపక్ష కార్యక్రమాలు

*సారపాక, ప్రభాతవార్త :*
తాళ్ళగొమ్మూరు 1 అంగన్‌వాడీ సెంటర్‌లో పోషక పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ బూర్గంపహాడ్ ప్రాజెక్టు అధికారి సీడీపీవో ప్రమీల, రేవతి, సూపర్‌వైజర్ సక్కుభాయి, తాళ్ళగొమ్మూరు కార్యదర్శి మురళి, సారపాక సర్కిల్ అంగన్‌వాడీ టీచర్‌లు, అందరూ సఖి టీం రూపలు హాజరయ్యారు.గర్భిణీ స్త్రీలుపిల్లలు పోషకాహార పదార్థాల గురించి తల్లులు, పిలలు, రక్తహీనతకు గురికాకుండా వారు పోషక పదార్థాలు తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు, ఇలాంటి ఆహారాలు తీసుకోవాలని, తల్లులకు, పిల్లలకు గర్భిణీ స్త్రీలకు తెలియజేశారు.

# ఇంటర్నల్ కార్మికులకు పైస్థాయి ఉద్యోగ మేళా...

## - సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఒకేసారి 986 ఇంటర్నల్ పోస్టుల భర్తీకి పిలుపు
## - విద్యార్హతలున్న బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లకు గొప్పవరం
## - 10 రకాల అధికార, 9 రకాల టెక్నికల్ పోస్టులను భర్తీకి ఆహ్వానం

### - సింగరేణి సీఎండీ బలరాం

*కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:*

సింగరేణి సంస్థలో కారుణ్య నియామకాల ద్వారా బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా భూగర్భ గనుల్లో పనిచేస్తున్న విద్యావంతులైన యువ కారఇ్మకులకు ఉన్నత స్థాయి ఉద్యోగాలు పొందడానికి సింగరేణి సంస్థ గొప్ప సువర్ణావకాశాన్ని అందిస్తోంది. వివిధ విభాగాల్లో ఏర్పడిన 986 ఖాళీల భర్తీ సంస్థలో పనిచేస్తున్న ఇన్ సర్వీస్ ఉద్యోగుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తూ రెండు ఇంటర్నల్ నోటిఫికేసన్లను ఇటీవల జారీ చేసింది. ఈ పోస్టుల్లో 204 అధికార హోదాలో పోస్టులు కాగా, 782 టెక్నీషియన్, కార్మిక స్థాయి పోస్టులు ఉన్నాయి. కారుణ్య నియామక ద్వారా ఉదోనయగం పొందిన సుమారు 16 వేల మంది యువకులలో అనేక మందికి భూగర్భగనుల్లో బదిలీ వర్కర్లుగా, జనరల్ మజ్దూర్లుగా పనిచేయాల్సి వస్తుంది. గనుల్లో ఉత్పత్తికి సంబంధించి ఏ పని ఉంటే ఆ పనిచేయడానికి ఈ బదిలీ వర్కర్లను వినియోగిస్తుంటారు. అయితే కొత్తగా ఉద్యోగాలు పొందిన వారిలో ఎక్కువ మంది డిగ్రీ, పీజీ పూర్తి చేసిన వారు ఇంజనీరింగ్‌లో డిగ్రీ, పీజీ చేసిన వారు, పాలిటెక్నిక్ డిప్లమా, ఐటీఐ అర్హతలు గల వారు అధికంగా ఉన్నారు. వీరంతా తమ అర్హతలకు తగిన ఇంటర్నల్ నోటిఫికేషన్ ఎప్పుడు పడుతుందా అంటూ ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకన్న రాష్ట్ర ప్రభుత్వం వారు సింగరేణిలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 986 పోస్టులను విద్యార్హతలు గల బదిలీ వర్కర్లు ఇన్ సర్వీస్ కార్మికులతో నింపాలని ఆదేశించడం



జరిగింది. దీనిపై సంస్థ సీఎండీ బలరాం కేవలం 20 రోజుల వ్యవధిలోనే రెండు ఇంటర్నల్ నోటిఫికేషన్లు జారీ చేసి సింగరేణి చరిత్రలో సరికొత్త అధ్యాయనానికి శ్రీకారం చుట్టారు. ఈ రెండు నోటిఫికేషన్లు విద్యార్హతలు గల కార్మికులకు గొప్ప వరంలాంటిందని, ఎంతోకాలంగా ఈ మంచి అవకాశం కోసం ఎదురు చూస్తున్నామని, తమకు అర్హత గల ఉద్యోగానికి ధరఖాస్తు చేసి పోటీ పరీక్షకు సిద్ధమై ఉద్యోగాలు సాధిస్తామని యువ కార్మికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## మహాలక్ష్మీ పథకంలోని గ్యాస్ పంపిణీని సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి



*పాల్వంచ, మార్చి 15 - ప్రభాతవార్త:*

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మీ పథకంలోని 500కు గ్యాస్ పంపిణీ ప్రజలకు సక్రమంగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో చేపట్టిన 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ పథకం, 500కే గ్యాస్ పంపిణీ ధరకాస్తు ఆన్‌లైన్ ప్రక్రియలో గ్యాస్ పంపిణీ ప్రక్రియకు సాంకేతిక లోపం తలెత్తడంతో లబ్ధిదారులు కొత్వాలతో ఫోన్‌లో మాట్లాడగాఆయన వెంటనే స్పందించి ధరఖాస్తు కేంద్రాన్ని సందర్శించారు. కమిషనర్ స్వామితో పాటు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, మేనేజర్ తంబళ్ల ప్రసాద్, కొండంవెంకన్న, బద్ధి కిషోర్, బట్టు మురళి, చాంద్‌పాషా, కాపా శ్రీను పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



*పాల్వంచ అర్బన్, మార్చి 15 - ప్రభాతవార్త:*

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి ఆలయంలో శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయ ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిపతి రామలింగం, గంధం వెంగళరావు, అర్చకులు పాల్గొన్నారు.

## మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి ధ్యేయం

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త*

గ్రామాలలోని ప్రజలకు విద్యుత్ వెలుగులు అందించడమే ల క్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపిపి గూడెపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో సింగిల్‌ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి సహాయ సహకారాలతో హుజూర్‌నగర్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. విదు ్యత్ లోవోల్టేజి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ ్చయంతో పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ఎన్నికల సందర్భంగా ఇచ్చినటువంటి హామీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాంప్రసాద్‌గౌడ్, బూరుగడ్డ మాచవరం గ్రామశాఖ అధ్యక్షులు ఎరగాని భిక్ష ం, గడ్డం నాగయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎరగాని నర్సింహారావు, బత్తిని వీరబాబు, ఎరగాని సైదులు, కట్టబోయిన గోవిందు, రాగం నాగయ్య, చిమట సైదులు, మేకపోతుల నర్సింహారావు, పెండెం మట్టపల్లి, ప్రార్థనబోయిన మల్లయ్య, గంగయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

## గూడెం బార్ ఎలక్షన్ అధికారిగా గణేష్‌బాబు



*కొత్తగూడెం లీగల్, మార్చి 15 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు జరగాలని బార్ కౌన్సిల్ చైర్మన్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎన్నికల లిస్టు ఖరారు చేశారు. కొత్తగూడెం బార్ ఎలక్షన్ ఆఫీసర్‌గా పలివెల గణేష్‌బాబును నియమించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాదికారి, లైబ్రరీ కార్యదర్శి, ఆటల సాంస్కృతిక కార్యదర్శి, మహిళా రిప్రజెంటేటీవ్ పదవులుకు నామినేషన్లు ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు దాఖలు చేయాలి. మార్చి 22న సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపసంహరణ 5 గంటలకు, ఫైనల్ లిస్టు ప్రకటించాలని, మార్చి 28 ఉదయం 10.30 గంటల నుంచి మూడు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, లెక్కింపు తర్వాత ఫలితాలు తెలియపరుస్తామని, ఎన్నికల అధికారి పలివెల గణేష్‌బాబు తెలిపారు.

## ఘనంగా గోమాత పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శు క్రవారం గోమాతకు గోపూజకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలి వారిచే అంగరంగ వైభవంగా భజన కార్య క్రమం చేశారు. అనంతరం పోరెడ్డి అప్పిరెడ్డి విజయ దంపతులు గోశాలకు 64 గడ్డిమోపులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార ్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గోపాల ం, మాడుగుల లింగయ్య, యరగాని గురవయ్య, ఎలమంచమ్మ లక్ష్మీ, రమణ, భాగ్యలక్ష్మీ, నాగమణి, ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, వై.కిరణ్‌గౌడ్, వై.రమేష్, వై.ఉపేందర్, భక్తులు కొత్త ప్రవీణ్‌కుమార్‌గుప్త, సాయికృష్ణ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే కవితక్క అరెస్టు

### - బీజేపీ పిట్ట బెదిరింపులకు భయపడేది లేదు

*కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:*





అటు కేంద్రం... ఇటు రాష్ట్రం రాజకీయ దురుద్దేశంతోనే జరిగినటువంటి కుట్ర ఇది అని... రాజకీయ లబ్ధి కోసమే కవితక్క అరెస్టు అని టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, మున్సిపల్ చైర్‌ఫర్సన్ కాపు సీతాలక్ష్మీలు తెలిపారు. కవితక్క ఈడీ అరెస్టు చేయడం అన్యాయ మని, తెలంగాణ సమాజం అండగా ఉంటుందని, ముందస్తు ప్రణాళికతోనే ఆమెను అరెస్టు చేయడం జరిగిందని, ఈ అరెస్టు ఎమర్జెన్సీనీ తలపిస్తుందన్నారు. ఉదయం నుంచి ఎంక్వైరీ అని చెప్పి కోర్టు సమయం దాటిన తర్వాత అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని, ఎలక్షన్ల ముందు ఇట్లా చేఉయడం తప్పుడు చర్య ఈ అరెస్టును ఖండిస్తున్నామన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



*మఠంపల్లి మార్చి 15 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీన ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15 - ప్రభాతవార్త:**

ధరణి పెండింగ్ ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో ధరణి, కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్, మీ సేవ ధృవీకరణ పత్రాలు, సీతమ్మసాగర్, ఇసుక రీచ్‌లు, అటవీ భూములు తదితర అంశాలపై పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులపై రెవెన్యూ, అటవీ, సర్వే అధికారులతో సమీక్షించారు. ధరణి ఫిర్యాదు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని, కూలంకశంగా పరిశీలించిన తర్వాత మాత్రమే సిఫార్సు చేయాలని, రానున్న ఏడు రోజుల్లో పెండింగ్‌లో ఉన్న ధరణి ఫిర్యాదులన్నింటిని క్లియర్ చేఉయాలని అన్నారు. ధరఖాస్తు తిరస్కరణకు గురైన పక్షంలో అందుకు గల కారణాలను చెక్ లిస్టులో నమోదు చేయాలని అన్నారు. ఎలాంటి పొరపొట్లకు తావు లేకుండా డాక్యుమెంట్లు పర్ఫెక్ట్‌గా ఉన్నాయా లేదా పరిశీలన చేయాలని, పార్టిషన్ ఫైల్ తనిఖీ చేసానతమని పొరపాట్లు ఉంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతీ రెవెన్యూ కార్యాలయంలో ధరణి అప్లికేషన్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని, ప్రతీ అప్లికేషన్ ఇన్ అండ్ అవుట్ తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, మీ సేవా పెండింగ్ ధరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీవో రవీంద్రనాథ్, ఆర్డీవోలు మధు, దామోదర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఏవో గన్యా, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- 73 కేంద్రాల్లో జరిగే పదవ తరగతి పరీక్షలకు సర్వంసిద్ధం**

**- ఏర్పాట్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 15 - ప్రభాతవార్త:**

ఈ నెల 18వ తేదీ నుంచి జిల్లాలోని 73 పరీక్షా కేంద్రాల్లో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరిగే కేంద్రాల్లో పారిశుద్యం, తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యం తప్పని సరిగా ఉండేటట్లుగా సంబంధిత ఎంపీడీవోలు శ్రద్ధ వహించాలని ఎంపీడీవోలను ఆదేఉశించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బందితోను, ఎంపీడీవోతోను సంప్రదించి మూడు రోజుల ముందు నుంచే ప్రతీరోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, తాగునీటికి, టాయిలెట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్దసీసీ కెమేరాలను ఏర్పాటు చేయడం ద్వారా పరీక్షా పత్రాల గోప్యతను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాలను సురక్షితంగా పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు తరలించడం, జవాబు పత్రాలను పరీక్షా కేంద్రాల నుంచి పోస్టాఫీస్‌కు సురక్షితంగా తరలించడంలో సంబంధిత చీఫ్ సూపరిటెండ్లు పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వర చారీ, అన్ని మండలాల ఎంపీడీవోలు, పాఠశాల హెచ్‌ఎంలు, డీఆర్‌డీవో విద్యాచందన పాల్గొన్నారు.



# కన్నులపండుగగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

# సింగరేణిలో ఖాళీగా ఉన్న 327 పోస్టులకు ప్రత్యక్ష నియామకాలు

**- 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల**



**కొత్తగూడెం, మార్చి 15 - ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థలో ఆయా విభాగాల్లో ఖాళీగా ఉన్న 327 పోస్టులను ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో (ఎక్స్‌టర్నల్) ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ నంబర్ 02/2024, 813 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు 14.3.2024 గురువారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేశామని జీఎం పర్సనల్ బసవయ్య తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ క్యాడర్‌లో మేనేజ్‌మెంట్ ట్రెనీ పోస్టులు 42, మేనేజ్‌మెంట్ ట్రెనీ పోస్టులు 7, నాన్ ఎగ్జిక్యూటీవ్ క్యాడర్‌లో జూనియర్ ఇంజనీర్ ట్రెనీ పోస్టులు 100, అసిస్టెంట్ ఫోర్మెన్ ట్రెనీ పోస్టులు 9, అసిస్టెంట్ ఫోర్మెన్ ఎలక్ట్రికల్ పోస్టులు 24, ఫిటర్ ట్రెనీ పోస్టులు 47, ఎలక్ట్రిషియన్ ట్రెనీ పోస్టులు 98 కలిపి మొత్తం 328 పోస్టులు ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్ నంబర్ 02/2024లో ఉన్నాయని అన్నారు. ఈ పోస్టులకు ఏప్రిల్ 15 నుంచి మే 5వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాల కోసం ఏప్రిల్ 15వ తేదీ నుంచి సింగరేణి వెబ్‌సైట్‌లో ఉంటాయన్నారు. సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ప్రత్యక్ష నియామకాల పద్ధతిలో, అంతర్గత నియామకాల పద్ధతిలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు మొత్తం కలిపి ఎక్స్‌టర్నల్ అభ్యర్థులకు 600 పోస్టుల కోసం నోటిఫికేషన్ ఇచ్చామని, సంస్థలో ఖాళీగా ఉన్న 1241 అంతర్గత పోస్టులకు గాను 986 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. ఈ పోస్టులన్నీ రాత పరీక్షా ఆధారంగా పూర్తిగా మెరిట్‌పై ఆధారపడి ఉంటుందని, దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దని, ఎవరైనా సామాజిక మాధ్యమాలలో మెసేజ్, ఫోన్ చేసి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ప్రలోభాలకు గురికాకుండా వెంటనే ఏసీబీ లేదా సింగరేణి విజిలెన్స్ విభాగానికి తెలియజేయాలని అన్నారు.

# ప్రభుత్వం మారినా ... ఫ్లెక్సీ మారలే ..

**-కొత్తపల్లి వైద్యశిబిరంలో కేసీఆర్ ఫ్లెక్సీ దర్శనం**

**చర్ల, ప్రభాతవార్త :**




కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 100 రోజులు పూర్తి చేసుకుంది. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదు గ్యారెంటీ పథకాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని సంబరాలు చేసుకుంటుంది. తమ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ప్రజాపాలన అందిస్తుందని చెప్తుంది. వైద్యరంగానికి పెద్ద పీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీకు రూ.10లక్షలకు పెంచింది. వైద్యరంగానికి ఈ సారి బడ్జెట్ నిధులు పెంచింది. కానీ వైద్యశాఖకు బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ఇంకా మక్కువ పోనట్టు ఉంది. చర్ల మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో శుక్రవారం వైద్యశాఖ ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో కేసిఆర్ ఫోటోతో ఉన్న ఫ్లెక్సీ దర్శనం ఇచ్చింది. అయితే గ్రామస్తులు ఏమన్నా అనుకుంటారేమో అని ఆయన ఫోటో కనపడకుండా స్టిక్కర్ వేశారు. ఈ కలెక్టివ్ ప్రభాతవార్త క్లిక్ మనిపించింది.

# గర్వపు మాటలు.. నిర్లక్ష్యపు సమాధానాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పెట్టిన దుస్థితి.. పలు సమస్యలపై సామాన్యులు రెవెన్యూ అధికారుల వద్దకు వెళ్లితే వాళ్లను పట్టించుకునే వారే లేకపోగా తిరిగి ఆ వ్యక్తి ఏడుపు ముఖంతో బయటికి రావాల్సిందే. ఇలా కొన్ని నెలల నుంచి రెవెన్యూ అధికారులు అవలంబిస్తున్న గర్వపు మాటలు నిర్లక్ష్యపు సమాధానాలతో విసుగు చెందుతున్న మండల వాసుల ఆవేదనపై వార్తా ప్రత్యేక కథనం..

వివరాల మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పని చేసే వారు తక్కువ. సోటాప్‌గా తిరిగేవారు ఎక్కువగా ఉండడంతో ఎక్కడ సమస్యలు అక్కడే ఆఫీసులో కుంటు పడుతున్నాయని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ సమస్యలు రోజు రోజుక పెరిగిపోతున్న ఎంక్వైరీల పేరుతో సంవత్సరాల తరబడి కాలయాపన చేయడమే కాకుండా ఏ మాత్రం పట్టించుకునే వారే లేరని పలువురు పేర్కొంటున్నారు. విద్యార్థులు మీ సేవలో ఆదాయ కోసం కుల, జనన ధ్రువీకరణ సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకుంటే నెల ల గడుస్తున్నా గాని సర్టిఫికెట్లు ఇవ్వకపోగా ఆఫీసులో పనిచేసే ఆ ముగ్గురు రెవెన్యూ అధికారులు ఒకరి ఎంక్వైరీ పేరుతో మరొకరు చూస్తాములే , ఇంకొకరు పరిశీలించాలని ఇలా రకరకాల మాటలతో నెలల తరబడి నిర్లక్ష్యపు సమాధానం చెప్పుకుంటూ కార్యాలయాలు చుట్టూ తిప్పించుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఎందుకు లేట్ చేస్తున్నారని ఎవరైనా ముందుకు వచ్చి అడిగితే పొంతన లేని సమాధానాలు చెప్పి వెళ్లి గొడుతున్నారని పలువురు విద్యార్థులు కూడా మండి పడుతున్నారు. అంతేకాకుండా మండలంలో పుట్టగొడుగుల్లా భూ సమస్యలు ఉన్నా గాని ఇంత వరకు ఎక్కడ వేసిన గొంగి అక్కడే ఉన్న చందంగా పరిష్కరించే వారు లేకపోలేదు. కనీసం ముగ్గురు రెవెన్యూ అధికారులపై వారిపై జిల్లా ఉన్నత అధికారులతో ఎవరితోనైనా చెప్పించినా గాని చెవిటోడి ముందు శంఖం ఊదినట్టు వింటున్నట్టు వింటున్నారు. గాని చేతుల్లో పని కనిపించడం లేదని వాపోతున్నారు. ఈ మధ్యకాలంలో మత్కేపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబ కళ్యాణ లక్ష్మి కోసం దరఖాస్తు చేసుకుని ఆదాయ సర్టిఫికెట్ కోసం కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా ప్రదక్షిణలు చేసినా గాని ఇంతవరకు ఆదాయ సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో కళ్యాణ లక్ష్మి పథకం కూడా నిలిచిపోయిన పరిస్థితి దాపురించిందని అంతేకాకుండా నేరడ, తిమ్మినేనిపాలెం, చింతకాని గ్రామాలకు చెందిన కొందరు రైతులు విద్యుత్ మోటార్ల కనెక్షన్‌కి పర్మిషన్ లెటర్ ఇచ్చేందుకు మీ సేవలో చలానా కట్టి రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగినా గాని ఇంత వరకు పర్మిషన్ లెటర్ ఇవ్వలేదని కొందరు రైతులు తీవ్ర మనస్థాపం చెందుతున్నారు. అదేవిధంగా ఆదాయ సర్టిఫికెట్లు ఇవ్వకపోడం వలన అర్హులైన నిరుపేదలకు పెన్షన్ నిలిచిపోయిందని, అనంత సాగర్‌లో సుమారు 100 ఆదాయ సర్టిఫికెట్ల దరఖాస్తులు ఆఫీసులో లేకుండా చేశారాని పలువురు రోదిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తులు మండల తహసీల్దార్ టీంలో పని చేసిన గ్రామాల్లో కొన్ని దరఖాస్తులు కంటికి కూడా కనపడపోవడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు నిరుపేదలు అందుకోలేక అల్లాడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఇలా ఇంత జరుగుతున్నా గాని కనీసం రెవెన్యూ అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు చుట్టపు చూపు కూడా కార్యాలయానికి రాకపోవడంతో బరితెగింపు పాల్పడుతూ ఇష్టరాజ్యానికి పరాకాష్టగా మారిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రెవెన్యూ అధికారుల తీరు మారాలి : ఎంపిపి కోపూరి పూర్ణయ్య

రెవెన్యూ కార్యాలయానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు వెళ్లినా గాని కనీసం పట్టించుకునే నాధుడే లేడని ఎవరు బిజి వాళ్లే అనే చందంగా ఉందని, ఎవరు దేనికి వచ్చారో కూడా తెలుసుకునేందుకు కూడా పట్టించుకునే వారే లేరని ఎంపిపి పూర్ణయ్య వాపోయారు. శవానికి వైద్యం చేసినట్టు న టించిన సినిమాలో వైద్యాధికారుల తీరులా చింతకాని తహసీల్దార్ కార్యాలయంలో స్పష్టంగా కనిపిస్తుందని ఎంపిపి ఆవేదన వ్యక్తం చేశారు.

### రెవెన్యూ వ్యవస్థ భ్రష్టు పట్టిపోతుంది :మాజీ సర్పంచ్ అంగిడి ఝాన్సీ

నిత్యం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా పని చేయాల్సిన రెవెన్యూ అధికారులు కనీసం ఆఫీసులో పెండింగ్ ఫైల్ కనిపించకపోవడం సిగ్గు చేటుగా ఉందని ఈ వ్యవస్థను చూస్తే పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిందనే పరిస్థితి దాపురిచిందని మాజీ సర్పంచ్ అంగడి ఝాన్సీ తెలిపారు.

### విసుగు చెందుతున్నాం : యువజన నాయకుడు కంచుమర్తి రామకృష్ణ

తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి విసుగు చెందుతున్నామని కనీసం ఆ పని అయ్యే పరిస్థితి లేకపోగా వాళ్లు మాట్లాడే అసభ్య పదజాలం తీరు తెన్నులు తీవ్ర మనస్థాపానికి గురి చేస్తున్నాయని కాంగ్రెస్ యువజన నాయకుడు కంచుమర్తి రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అధికారులపై డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్కకు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.

# మార్బుల్ హమాలీల వేతనాలు పెంచాలి

**రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : కె.శ్రీనివాస్**

కార్పొరేషన్, మార్చి15, ప్రభాతవార్త: ఖమ్మం నగరంలో మార్బుల్ హమాలీల వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ పిజీ కళాశాలల్లో హమాలీల జనరల్ బాడి సమావేశంలో గురువారం వారు అన్నారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో సుమారు 150 మంది మార్బుల్ హమాలీలు వివిధ షాపుల్లో పనిచేస్తున్నారన్నారు.గతంలో వేతన ఒప్పందం ప్రకారం ఏప్రిల్ రెండో తారీఖు నాటికి ముగుస్తున్నందున,ఈ పెరుగుతున్న



ధరల కనుగుణంగా కార్మికులు వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మికులకు భద్రత సౌకర్యాలు కల్పించాలని,ప్రమాదవశాత్తు కార్మికులకు గాయాలైతే అయితే యాజమాన్యం స్పందించి వైద్య ఖర్చులు భరించాలన్నారు. కార్మికులకు యాజమాన్యానికి సత్సంబందాల కోసం యాజమాన్యాలు కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల మంది హమాలీలు వివిధ రంగంలో పనిచేస్తున్నారన్నారు.వారికి ఎలాంటి పటిష్టబద్దమైనటువంటి హక్కులు లేవని, కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అమలుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారికి ప్రమాదం జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి వారి ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించాలన్నారు.నగరంలో ఉన్న మార్బుల్ హమాలీ అసోసియేషన్ వారు కూడా చొరవ తీసుకొని హమాలీలను చర్చలకు పిలిచి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ జనరల్ బాడీ సమావేశంలో కె.తిరుపయ్యదాసు,నాగరాజు, సతీష్,శోభన్,జయరాజు రంజాన్, కృష్ణ, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల కోచింగ్ ఫీజులో 50శాతం రాయితీ

**సివిఆర్ ఎంట్రన్స్ కాలేజి చైర్మన్ వెంకటేశ్వర్లు వెల్లడి**

ఖమ్మం విద్యావిభాగం,మార్చి15, ప్రభాతవార్త:-



పోటీ పరీక్షల ఎంట్రెన్స్ ఫీజులో 50శాతం రాయితీ కల్పిస్తున్నట్లు అత్యంత అను భవం కలిగిన సివిఆర్ ఎంట్రన్స్ కాలేజి చైర్మన్,డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త బస్టాండ్, అంబేద్కర్ గురుకుల కాలేజి ఎదురుగా ఏర్పాటు చేసిన సివిఆర్ ఎంట్రన్స్ కాలేజిలో అత్యుత్తమ శిక్షణ పొందేందుకు అభ్యర్థులు జాయినింగ్ కావచ్చని ఎంసెట్,నీట్, జెఈఈ, మెయిన్స్, పాలిటెక్నిక్, టిఎస్ఆర్‌జెసి, నవోదయ,టెట్, డిఎస్సీ అభ్యర్థులకు ఫీజులో 50శాతం రాయితి కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.గత అనేక దశాబ్దాలుగా ఖమ్మంతో పాటు చుట్టు ప్రక్కల జిల్లాలకు చెందిన వేలాది మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి అనేక ఉద్యోగాలు పొందేందుకు తమ సంస్థ కేంద్ర బిందువుగా మారిన విషయం అందరికి తెలుసు అని ప్రస్తుతం అభ్యర్థులకు ఉన్న వెసులుబాటును దృష్టిలో ఉంచుకొని తమ సంస్థ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని ఐదవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంలో అభ్యర్థులకు ఫీజురాయితీ అవకాశం కల్పించినట్లు తెలిపారు.పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులు తక్షణమే శిక్షణ పొందే దుకు సిద్దపడాలని పూర్తి వివరాలకు 7993624978 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఐఎన్‌టీఎస్ఓ పరీక్షా ఫలితాల్లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

ఖమ్మం,విద్యావిభాగం, మార్చి15, ప్రభాతవార్త:-

నేడు ప్రకటించిన ఐఎన్‌టిఎస్ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో స్థానిక ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్ నందు శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు సత్తాచాటి తమ ప్రతిభను నిరూపించుకున్నారు. వీరిలో 7వ తరగతి చదువుతున్న గోకుల్ శ్రీనాథ్, 9వ తరగతికి చెందిన జి.పూజిత తేజశ్వి గ్రాండ్ ప్రైజ్‌గా ల్యాప్‌టాప్‌లను దక్కించుకున్నారు.వీరితో పాటు 8వ తరగతి చదువుతున్న ఎ.సాయి మహేష్, 3వ తరగతి చదువుతున్న సిహెచ్ హర్షిణి మొదటి బహుమతిగా ట్యాబ్‌లను, గోల్డ్ మెడల్స్,6వ తరగతి చదువుతున్న శ్రేష్ట రెడ్డి ద్వితీయ బహుమతి స్మార్ట్‌వాచ్, గోల్డ్‌మెడల్స్,6వ తరగతి చదువుతున్న బాలు శ్రీసాయి శౌరి, 6వతరగతికి చెందిన జి.విధుర్, 7వ తరగతికి చెందిన ప్రణవ్ చౌదరి, 8వ తరగతికి చెందిన లక్ష్మణరావు నాలుగవ బహుమతి గోల్డ్‌మెడల్స్ సొంతం చేసుకున్నారు.4వ తరగతికి చెందిన కృతిజ్ఞ,9వ తరగతికి చెందిన రాజ్యవర్ధన్ వర్మ ఐదవ బహుమతి,గోల్డ్ మెడల్స్ సొంతం చేసుకున్నారు.కన్సోలేషన్ బహుమతి విభాగంలో 55మంది విద్యార్థులు విజేతలుగా నిలిచారు. దాదాపు 467 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్,



సర్టిఫికెట్ సాధించారు.ఈ సందర్భంగా అతు్యత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అభినందిస్తూ తమ పాఠశాలల్లో పోటీ పరీక్షల్లో గెలుపొందే విధంగా కార్యచరణ రూపొందించడం, దానిని అనుసరిస్తూ పాఠ్యాంశాలు బోధించడం వల్లనే ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించగలిగామన్నారు. డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ తమ విద్యా సంస్థలలో అనుసరిస్తున్న పాఠ్య ప్రణాళిక ద్వారానే ఇటువంటి ఫలితాలు రావడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎ.జి.యం.చేతన్ మాధుర్, కో-ఆర్డినేటర్, కృష్ణారావు, ప్రిన్సిపాల్ టిఎల్ఎన్ శర్మ,రాజ్‌కుమార్ జోషి, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్స్, రామకృష్ణారెడ్డి, సురేష్, ఐపిఎల్ ఇంచార్జ్ రాజశేఖర్ రెడ్డి, డిన్స్ కె.వి.ఆర్. లక్ష్మినరసింహ, నవీన్, రామారావు, నరేష్, ప్రైమరీ, ఇంచార్జ్ హిమబిందు, ప్రీ-ప్రైమరీ ఇంచార్జ్ సాజీద ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేషనల్ స్టాండర్డ్ జూ.సైన్స్‌ఎగ్జామినేషన్‌లో హార్వెస్ట్ విద్యార్థి ఎంపిక

ఖమ్మం విద్యావిభాగం,మార్చి15,ప్రభాతవార్త:- ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ నిర్వహించే నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ జూనియర్ సైన్స్‌లో ఖమ్మంలో జిల్లా నుండి తమ విద్యార్థి మాత్రమే ఎంపికైనట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులలో సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ప్రతి యేటా నిర్వహించే నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ జూనియర్ సైన్స్ జనవరి 31న ఖమ్మంలో నిర్వహించగా తమ విద్యార్థి సి.హెచ్.కృష్ణమాధుర్ తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని, రాష్ట్ర కోటా 17మందిలో ఖమ్మం జిల్లా నుండి ఏకైక విద్యార్థిగా ఎంపిక కావడం జరిగిందని వారు వివరించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షల్లో 32,629 మంది ఏకైక విద్యార్థిగా ఎంపిక కావడం జరిగిందని వారు వివరించారు. దేశ వ్యాప్తంగా



నిర్వహించిన పరీక్షల్లో 32,629 మంది విద్యార్థినీ, విద్యార్థులు 1191 సెంటర్లలో పరీక్ష రాయగా,426 మందిని ఎంపిక చేశారని, ఉత్తమ ఒకటవ శాతంలో తమ విద్యార్థి ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. శుక్రవారం హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థిని అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఐఐటి బ్రాంచ్ ఇంచార్జ్ జి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

# ఖమ్మం టౌన్



**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్**





## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జావేద్

ఖమ్మం కార్పొరేషన్, మార్చి15, ప్రభాతవార్త:- రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో ముస్లింల కోసం రంజాన్ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఖమ్మంనగర కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయనకు ఇఫ్తార్ సమయంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ,సమాచార,పౌర సంబంధాల శాఖ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ఖర్జూరాలు తినిపించారు.ఈ సందర్భంగా వారు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ ఉపవాసం దీక్షలు జరుగుతున్న సందర్భంగా హైదరాబాద్‌లో ప్రభుత్వం ప్రత్యేకంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది.

## నగరంలో ఆటోల కట్టడికి స్పెషల్ డ్రైవ్

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రద్దీ ప్రాంతాల్లో రోడ్లపై నిలపొద్దు**

**డ్రైవింగ్ లెసెన్స్,యూనిఫామ్ తప్పనిసరి**

క్రైం ఖమ్మం, మార్చి15, ప్రభాతవార్త:-



నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆటోల కట్టడికి ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ శ్రీకారం చుట్టారు. ఖమ్మం పట్టణంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టారు. భక్తరామదాసు కళాక్షేత్రంలో ఆటోడ్రైవర్లు, సంఘాలకు ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ట్రాఫిక్ ఏసిపి బాజాల శ్రీనివాసులు మాట్లాడారు.ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించకుండా నిర్లక్ష్యంగా ఆటోలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయాన్ని నియంత్రించేందుకు ఆటో డ్రైవర్లు ప్రయాణికులు సహకరించాల్సిన ఆవశ్యకతను వివరించారు.ప్రధానంగా కొత్త బస్టాండ్,రైల్వేస్టేషన్, పాత బస్టాండ్ వైరా రోడ్డు ప్రాంతాల్లో నిత్యం ప్రయాణికులకు ఆటోలు రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ పోలీసులు సూచనలు పరిగణలోకి తీసుకొని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత విషయాల్లో అవగాహన కలిగి ఉండాలని ఆటో డ్రైవర్లకు బోధించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడంతో పాటు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ సామాజిక ప్రజానికానికి ఇబ్బందులు కల్గించవద్దని సూచనలు చేశారు.ఆటోల కూర్చొన్న ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించి ఎక్కడపడితే అక్కడ ఆటోలు క్రమపద్ధతిలో నడుపుకోవాలని రోడ్డు ప్రమాదాన్ని అరికట్టడంలో పోలీసులు సహకరించాలని కోరారు.ఇటీవల జరుగుతున్న పలు ప్రమాదాలు సంఘటనల్లో ఆటోలే ప్రధాన కారణంగా మారుతున్నాయని ఇలాంటి సంఘటనలకు దూరంగా ఉంటూ ప్రయాణికులు వారి ప్రయాణాలను సాఫీగా వినియోగించుకోవాలని హితవు పలికారు.అక్రమ మార్గాల్లో రోడ్ల మీద హల్‌చల్ చేస్తూ ట్రాఫిక్‌కు అవరోధం కలిగించకుండా ఆటోలను నడిపి ప్రమాదాల భారిన పడి ప్రమాదాలను తెచ్చుకోవద్దని తద్వారా యజమానులపై కుటుంబ సభ్యులు ఆధారపడి ఉన్నారన్న సందర్భాన్ని గుర్తు పెట్టుకొని సురక్షితంగా నడుపుకోవాలని పేర్కొన్నారు.ఆటో యజమానులు ఖచ్చితంగా వారి వారి వాహనాలకు డ్రైవింగ్ లైసెన్సును, యూనిఫామ్ ఆర్సీలు కలిగి ఉండాలని ఎవరైనా ఆకతాయిలు పట్ల, మద్యం మత్తులో జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పాల్పడిన యెడల అట్టి వాహనాలపై నిఘా ఉంటుందని హెచ్చరించారు.ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడంతో పాటు ఉదయం సాయంత్రం వేళల్లో విద్యాలయాలు విడిచి పెట్టిన అనంతరం రోడ్ల మీదకు వచ్చే పిల్లల పట్ల తల్లిదండ్రులు కూడా చొరవ తీసుకొని ఇంటికి చేరుకునే వరకు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐ మోహన్‌బాబు, ఎస్సైలు రవి,వెంకన్న, ఆర్ఎస్ఐ సాగర్ తదితరులు పాల్గొన్నారు.




మణుగూరు, మణుగూరు క్రైం, పినపాక, అశ్వాపురం, కరకగూడెం

# పౌష్టికాహారంతో తల్లీబిడ్డలు ఆరోగ్యం

*అశ్వాపురం,మార్చి15,ప్రభాతవార్త.*

పౌష్టికాహారంతో తల్లీబిడ్డలు ఆరోగ్యంగా వుంటారని ఐసీడీఎస్ అశ్వాపురం సెక్టార్ సూపర్‌వైజర్ సుశీల అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ 5వ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ సామూహిక సీమంతాలు అన్నప్రాశన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలకు వివిధరకాల పౌష్టికాహారాలైన ఆకు పప్పు కోడిగుడ్డు పాలతో పాటు వివిధ రకాల పిండి వంటకాలైన పులిహోర పాయసాలతో పాటు పొంగలి సలివిడి



ప్రదర్శనలో ఏర్పాటుచేసి అనంతరం వాటికి గర్భిణీలకు బాలింతలకు అందజేశారు. గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరై పౌష్టికాహారాలను తీసుకోవాలని, కేంద్రాలలోని టీచర్లు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకొని పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లీ బిడ్డ సురక్షితంగా వుంటారని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భారతి అరుణ వాసం రమాదేవి విజయలక్ష్మి విజయ కమల తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవైద్యనాథలింగేశ్వరాలయంలో భూమిపూజ

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15 :*



మణుగూరు మండలం కొండాయిగూడెం గానరమంలోని శ్రీభ్రమరాంబ సమేత శ్రీవైద్యనాథలింగేశ్వర స్వామి ఆలయం నందు రూ.50లక్షల నిధులతో నిర్మించే వసతిగృహం, డైనింగ్‌హాలు నిర్మాణాలకు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తుల సౌకర్యార్థంవసతిగృహం, డైనింగ్‌హాలు నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌డీఈ సైదిరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కాటిబోయిన నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15 :*



మణుగూరు పట్టణంలోని ఆదర్శ్‌నగర్ గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు పల్లపు తిరుమలేష్ కుమారుడు ముత్యాలరావు(40) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలిసిన వెంటనే పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు. మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాల్లో పోషకాలు

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15 :*

మణుగూరు సెక్టార్ పరిధిలోని మణుగూరు-1, 4 అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకపక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తల్లులకు చిరుధాన్యాల వంటలపై అవగాహన కల్పించారు. అత్యధిక పోషక విలువలు చిరుధాన్యాల్లో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సుశీల, అంగన్వాడీ టీచర్లు మల్లీశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



## పది విద్యార్థులకు అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15 :*



మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ట్రైనింగ్ ఆఫీసర్ జి.రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలులో పదవ తరగతి విద్యార్థులకు ఐటీఐలో ప్రవేశాల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐటీఐ చదవడం వలన కలిగే లాభాలను, ఐటీఐ ఆవశ్యకతను, ప్రవేశాలకు సంబంధించిన అంశాలను విద్యార్థులకు తెలియజేశారు. తొలుత పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ సారథ్యంలో ప్రవేశాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జి.నాగశ్రీ, ఏటీవో శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన కార్మికునికి వైద్యం చేయించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని మహాలక్ష్మి ఓబీ కంపెనీలో బ్లాస్టింగ్ హెల్పర్‌గా పనిచేస్తున్న పొడుతూరి హరిబాబు గత సంవత్సరం డిసెంబర్‌లో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు జారిపడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. అతను హైద్రాబాద్ కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని, వైద్యం చేయిస్తామని చెప్పిన ప్రైవేటు కంపెనీ నిర్వాహకులు పట్టించుకోవడంలేదని బాదితుని కుటుంబసభ్యులు తెలిపారు. ఇప్పటికైనా ప్రైవేటు కంపెనీ యాజమాన్యం స్పందించి వెంటనే వైద్యచికిత్సలు చేయించాలని వారు కోరారు.

## కమ్మ కార్పోరేషన్ ఏర్పాటుపట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 15 :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మకులానికి రాష్ట్రస్థాయిలో కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల జిల్లా ఎంపీటీసీల ఫోరం ప్రధాన కార్యదర్శి గుడిపూడి కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కమ్మ కులంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను దృష్టిలో ఉంచుకొని వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## నెల్లిపాకబంజరలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

*అశ్వాపురం,మార్చి15,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు సెక్టారు పరిధిలోని నెల్లిపాకబంజర అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ పక్వాడ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పోషణ్ పక్వాడ్‌లో భాగంగా నెల్లిపాకబంజర రామచంద్రాపురం పంచాయతీలలోని గర్భిణీ స్త్రీలకు సీమంతం చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడీపీఓ ప్రమీల ఎసీడీపీఓ రేవతి సూపర్‌వైజర్ రాజేశ్వరి హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరై పౌష్టికాహారాలను తీసుకోవాలని, కేంద్రాలలోని టీచర్లు ఇచ్చే సూచనలు సలహాలు పాటించాలన్నారు. క్రమం తప్పకుండా వైద్యపరీక్షలు చేయించుకొని పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లీ బిడ్డ సురక్షితంగా వుంటారని అన్నారు. అంగన్‌వాడీ టీచర్లు మంగతాయారు రత్నకుమారి కరుణ సుమతి సక్కుబాయి అలివేలు పంచాయతీ కార్యదర్శి రామ్‌కుమార్ గర్భిణీలు బాలింతలు చిన్నారులు పాల్గొన్నారు.

## ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం పోలీసులు కృషి

### -వలస గొత్తికోయ గ్రామ విద్యార్థులకు మెటీరియల్ అందజేత

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం సీఆర్‌పీఎఫ్, పోలీసు శాఖలు ఎల్లప్పుడు కృషి చేస్తూనే ఉంటాయని 141 బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ సెకండ్ ఇంచార్జ్ ప్రీత, అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్, దుమ్ముగూడెం సీ.ఐ బీ.అశోక్‌లు అన్నారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దున ఉన్న వలస గొత్తికోయ గ్రామమైన మానుగట్ట గ్రామంలో సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా 141/ఏ సీఆర్‌పీఎఫ్ బెటాలియన్, దుమ్ముగూడెం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆ గ్రామంలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోట్ పుస్తకాలు, లంచ్‌బాక్సులు, వాటర్ బాటిల్స్ తదితర మెటీరియల్‌ను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సీఆర్‌పీఎఫ్, పోలీసు శాఖలు ఆదివాసీ గ్రామాల్లోని ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఉంటాయని, మానుగట్ట గ్రామానికి అవసరమైన విద్యుత్ సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ఉన్నతాధికారులు నివేదికలు పంపి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పలువురు 141/ఏ సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, దుమ్ముగూడెం పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా త్రిశూల స్నానం



కురవి,మార్చి15,ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం త్రిశూల స్నానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఉదయం 5గంటలకు దోపోత్సవం, ఉదయం 9గంటలకు వసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. దోపోత్సవ కార్యక్రమాన్ని స్థానిక శివాలయ సమీపంలోని పూజారులు తాటికొండ పుణ్యమూర్తి, అభిలాష్‌లు శాస్త్రోయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 7రోజుల ఫెడరల్ పూర్తి అయిన సందర్భంగా స్వామివారిని, అమ్మవారిని రాత్రి నిదురించిన సమయంలో స్వామివారి ఆభరణాలను ఎత్తుకపోవడానికి ప్రయత్నించిన దొంగను పట్టుకొని దోపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దొరికిన దొంగకు శాలువాతో సత్కరించారు. అనంతరం కురవి పెద్దచెరువులో త్రిశూల స్నానాన్ని ఆచరింపచేశారు. సాయంత్రం 7గంటలకు అమ్మవారి, స్వామివారి విగ్రహాల చుట్టూ రకరకాల వాయిద్యాలతో ఏకాంత సేవలను నిర్వహించారు. అనంతరం నాగవెల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, అభిలాష్, విజయ్‌కుమార్, తేజ శర్మ, పుణ్యమూర్తి, శివుడు, శ్రీనివాసులు, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, ఉప్పలయ్య, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుగ్మతల దినోత్సవం

కురవి,మార్చి15,ప్రభాతవార్త



కురవి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆర్‌బిఎస్‌కె డోర్నకల్ టీం బి ఆధ్వర్యంలో శుక్రవారం రుగ్మతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విరాజిత మాట్లాడుతూ చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతలను గుర్తించే విధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఉండే కుటుంబ సభ్యులకు ఆశావర్కర్లు, అంగన్వాడిలు వారికి పూర్తి సహకారం అందించాలన్నారు. పిల్లలకు పుట్టుకతో ఏర్పడే దృష్టిలోపం, గ్రహనమొర్రి, డౌన్ సింద్రోమ్, వంకర కాళ్ళు, గుండె సంబందిత వ్యాదులు, వినికిడి లోపం, రిటైనోపతి లాంటి లోపాలను గుర్తిచి ఆర్‌బిఎస్‌కె వారికి పంపించి వారి ద్వారా డిఈఐసికి పంపించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమతి, వసుమతి, ఫార్మాసిస్ట్ సౌమ్యకుమారి, ఏఎన్ఎం శాంకరి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం నసీమా, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతోన్మాదులు మళ్లీవస్తే రాజ్యాంగం రద్దు ఖాయం



మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త

మతోన్మాదులు మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేయడం ఖాయమని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పెరుమాళ్ల జగన్నాధం భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు చింత ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల పాలనలో దళితులపై దాడులు, మహిళలపై వేదింపులు, అత్యాచారాలు, గ్యాంగ్‌రేప్‌లు, విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్ జనజాతరలను ఏప్రిల్ నెల మొత్తం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కవులు, కళాకారులు, మేధావులు, బలహీన వర్గాలు అధిక సంఖ్యలో ఈ జాతరలోపాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, బానోత్ వెంకన్ననాయక్, హరినాయక్, జిన్న లచ్చయ్య, యాకుబ్, మహేందర్, ఆనంద్, దైద సురేందర్ పాల్గొన్నారు.

## ఆదివాసి కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా వెంకట్‌నాయక్

మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త



ఆదివాసి కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా గుగులోతు వెంకట్‌నాయక్ నియామకం అయ్యారు. టిపిసిసి ఆదివారి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న గుగులోతు వెంకట్‌నాయక్‌ను ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ మూగే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ అనుమతితో తెలంగాణ కాంగ్రెస్ ఆదివాసి రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ నియమించారు. ఈ మేరకు తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్ విజయానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. జిల్లాలో పర్యటించి ఆదివాసిలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా అహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీకి అండగా ఉండగా నామీద నమ్మకంతో నాకు అప్పగించిన ఈ పదవికి వన్నెతెచ్చే విధంగా పనిచేస్తానని హామి ఇచ్చారు.

## వైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం

### -రేవంత్, శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం



కాటారం, మార్చి 15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటీసీ-3, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దేవునూరి సదానందం, దారం నగేష్ కుమార్, పడకంటి ప్రకాష్, ఎంఎల్ఎన్ మూర్తి, అల్లాడి శ్రీనివాస్, సామ బాలచందర్, కముటాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## పదోవ తరగతి విద్యార్థులకు పెన్నులు,పరీక్ష ప్యాడ్స్ పంపిణి



ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త15:

ఈ నెల 18 నుంచి పదోవ తరగతి పరీక్షలకు హాజరైతున్న పలువురు విద్యార్థులకు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ ముద్రగడ వంశీ పెన్నులు,పరీక్షప్యాడ్స్‌ను శుక్రవారం ఆందజేశారు. ఈ సందర్భంగ అయన మాట్లాడుతూ,విదార్థులు వారి భవిష్యత్తుకు పూనాది వేసుకునేందుకు పదోవ తరగతి తొలిమెట్టు అని ఈ పరీక్షలో ఉత్తమమైన ఫలితాలను సాధించి తల్లీదండ్రుల ఆశయ సాధన కోసం పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రమేస్,గోపాలకృష్ణ,టీడీపీ నాయకులు నర్సయ్య,శ్యామ్ తివారీ,శ్రీవేద్,వినీత్,చింటూ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో ఉద్యోగల భర్తీ నోటిఫికేషన్ విడుదల

ఇల్లందుఅర్బన్,మార్చి, ప్రభాతవార్త15:



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న 1200లకు పైగా వివిధ విభాగాలకు, క్యాడర్లకు సంబంధించిన పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదలచేయటం జరిగిందని సింగరేణి వెల్ఫేర్ జీఎం బస్వయ్య తెలిపారు. ఎక్స్‌ట్రన్స్ ద్వార 327 పోస్టులు,ఇంటర్నల్ ద్వార 813 పోస్టులు భర్తీ చేయన్నుట్లుతెలిపారు. ఈ పోస్టులకు ఈ నెల 20తేది నుంచి మార్చి 30లోగా ఆన్‌లైన్ పద్దతిలో ధరకాస్తు చేసుకోవాలన్నారు. పూర్తిగ రాత పరిక్ష,మెరిట్ పద్దతిలో మాత్రమే ఎంపికలు జరుగుతాయని, దళారుల మాట విని మోస పోవద్దని అలాంటి వారు ఉంటే మాకు సమాచారం ఇవ్వలన్నారు.

## డియంహెచ్‌వోను సన్మానించిన ఉద్యోగ సంఘం నాయకులు



మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా డియం హెచ్‌వోగా నూత నంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కళావతిబాయిని శుక్రవారం జిల్లా ప్రజా ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం శాఖ జిల్లా అధ్యక్షుడు ఒబిలిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎవరి పనులు వారు చేస్తూ సమయపాలన పాటిస్తూ అన్ని విభాగాల్లో టార్గెట్లు, అచివ్‌మెంట్లు చేస్తూ మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పు ప్రసాద్, రవీందర్, మహేందర్‌రెడ్డి, రాజు, ఫైముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ప్రసాద్, మంత్రులు ఉత్తమ్,

### పొంగులేటిలను కలిసి జ్ఞాపికలను అందజేసిన మోతీలాల్



*పాలకవీడు మార్చి 15 ప్రభాతవార్త*

హైద్రాబాద్‌లోని సె క్రటేరియట్‌లో గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకుడు, బెట్టెతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్‌నాయక్ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, పౌరసరఫరాలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను ఆయా ఛాంబర్లలో వేరువేరుగా కలిసి జ్ఞాపికలను అందజేశారు. పాలకీడు మండలంలో రూ.33.83 కోట్లతో నిర్మించనున్న బెట్టెతండా ఎత్తిపోతల పథకం శంకుస్థాపనకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినశాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గిరిజనప్రాంతానికి విచ్చేసి రైతుల చిరకాల వాంఛ నెరవేర్చిన మంత్రులకు, శాసనసభ స్పీకర్‌కు కృతజ్ఞతలు తెలిపి శాలువాలు కప్పి సన్మానం చేసి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి శంకర్‌నాయక్, పాలకవీడు ఎంపిపి భూక్య గోపాల్‌నాయక్, పాలకీడు, నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్‌వి.సుబ్బారావు, కొణతం చినవెంకటరెడ్డి, నేరేడుచర్ల పట్టణ కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నాయకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

*వలిగొండ, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశువుల సంరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గాలికుంటు వ్యాధి టీకాలు వేయించి పాడి పశువులు అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాలని భువనగిరి శాసనసభ్యుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాడి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గోకారం గ్రామంలో గాలికుంట వ్యాధి టీకాలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అభయ హస్తం 6 గ్యారెంటీలను కేవలం 100 రోజుల్లోనే అమలు పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి సదానందం, మండల వైద్యాధికారి వై.రాంమోహన్‌రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్‌రాజు, జడ్పీటీసీ వాటికి పద్మాఅనంతరెడ్డి, పశువైద్యసిబ్బంది సీ.హెచ్.మల్లేశం, వై.రేఖ, సీ.హెచ్.ప్రవీన్, ఎన్.ఉపేందర్, ఎం.డీ.అమ్‌జద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ నూతన కార్యవర్గం నియామకం

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ యాదగిరిగుట్ట పట్టణ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని గోశాల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేయగా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని పార్టీ పట్టణాధ్యక్షుడు కర్రె ప్రవీన్‌కుమార్ ప్రకటించారు. బీజేపీ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షుడుగా బంధారపు మల్లేష్‌గౌడ్, చిత్తర్ల కృష్ణగౌడ్, బోడ రాధ, కార్యదర్శులుగా నల్లవాసుదేవరెడ్డి, దొమ్మాట ప్రభాకర్, జంపాల శ్రీనులు, సోషల్ మీడియా కన్వీనర్‌గా కొన్నె ప్రశాంత్‌లను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ .. యాదగిరిగుట్ట పట్టణంలో పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో యాదగిరిగుట్ట పట్టణంలో బీజేపీ అత్యధిక ఓట్లు సాధించేలా కృషి చేయాలని కోరారు.

## ఇష్టంతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

*మరిపెడ,మార్చి15,ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వాసవి క్లబ్ మరిపెడ మండల అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని వీరారం గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదొవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలన్నారు. చెడుమార్గాలకు దూరంగా ఉంటూ మంచి మార్గాలను ఎంచుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పెరు తీసుకరావాలన్నారు. సెక్రటరి ఉల్లి విజయ్‌కుమార్, కోశాధికారి వంగవీటి కిరణ్, ఉల్లి శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య, సుభద్ర, జోన్ చైర్మన్ ఉప్పల రాంబాబు, సంకా నాగయ్య, పాఠశాల ఉపాద్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మహిళ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన



*అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:*

స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం ములకలపల్లికి చెందిన మహిళ రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో విశేష గుర్తింపు సాధిస్తున్నారని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన పుట్టగొడుగుల పెంపకం, వానపాముల ఎరువు తయారీ, జీవన ఎరువుల తయారీ, పుట్టగొడుగుల విత్తనం తయారీ, తేనెటీగల పెంపకంపై అవగాహన కల్పించి వాటి ద్వారా అదనపు ఆదాయాలు పొందవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి శ్రీలత, టి పావని, డాక్టర్ పి రెడ్డి ప్రియ, డాక్టర్ కె గోపాల కృష్ణమూర్తి, దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులు పరిశీలించిన ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:*

మండలంలోని నారంవారిగూడెం కాలనీలో మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా జరుగుతున్న కల్వర్టు పనులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం పరిశీలించారు. రూ.4లక్షల వ్యయంతో మూడు కల్వర్టులు మంజూరి కాగా కొందరు పనులకు అడ్డు తగలడంతో విషయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు తెలపడం జరిగింది. వెంటనే స్పందించిన ఆయన అభివృద్ధి పనులు ఆగడానికి వీళ్ళేదని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించగా పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వగ్గెల పూజ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా రూ.3.82 కోట్లు పనులపై ప్రజా వేదిక



*నేరేడుచర్లటౌన్ మార్చి 15 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో 14.2.22 నుండి 31.3.23 ఆర్థిక సంవత్సరంలో 14వ విడత మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా రూ.3,82,24,418 కోట్లు పనులు చేపట్టినట్లు డిఆర్‌డివో అడిషనల్ పిడి బి.శిరీష వెల్లడించారు. శుక్రవారం నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మహా త్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్య క్రమంలో పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామపంచాయితీలలో గత ఆర్థిక సంవత్సరంలో 435 పనులు చేపట్టినట్లు వేతనాల రూపంలో రూ.3,15,53,053 కోట్లు వేతనాల రూపంలో చెల్లింపులు చేపట్టగా మెటీరియల్ నిమిత్తంరూ.66,71,365 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. మండలంలోని 17 గ్రామపంచాయితీలలో 11 మంది సామాజిక తనిఖీ బృందం ఆయా గ్రామాలలో చేపట్టిన పనులపై 3.1.2024నుండి 13.1.2024 వరకు తనిఖీలు నిర్వహించి నివేదిక సమర్పించారని తెలిపారు. ఒక్కో గ్రామంవారీగా డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ సమర్పించిన నివేదికపై ఆయా కార్యదర్శులతో సమీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, ఎంపిడివో సోమసుందర్‌రెడ్డి, ఏపిఎంశేఖర్, ఎంపివో విజయకుమారి, ఎస్ఆర్‌పి కొండల్, ఆషారాణి, లింగారెడ్డి, ఉపాధి




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## సాకారం కానున్న సొంత ఇంటి కల

*దమ్మపేట,ఏజెన్సీ,మార్చి,15,*

ఇందిరమ్మ రాజ్యంలో పేదల సోంతింటి కల సాకారం కానుందని కాంగ్రెస్ నాయకులు అత్తూలురి వెంకటరామారావు,కె.వి.సత్యనారయణ అన్నారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రకటించిందని,అర్హులైన తెల్ల రేషన్ కార్డు దారులు సద్వినియోగం చేసుకోవలన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటిలలో 5 గ్యారంటిలు అమలు చేస్తూందన్నారు.త్వరలోనె ఇందిరమ్మ గృహలకు మార్గదర్శకాలు తెలియపరుస్తారన్నారు.మార్గదర్శకలదారంగ లబ్ధి దారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.ప్రజా పాలన ద్యేయంగ పని చేస్తూన్నా ఈ ప్రభుత్వన్ని పార్లమెంట్ ఎన్నికల్లో అశిర్వదించాలని కోరారు.

## మహిళను పరామర్శించిన జారె



*దమ్మపేట, మార్చి 15 ప్రభాతవార్త*

మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెందిన సిహెచ్ శిరీష కాలికి ఇన్‌ఫెక్షన్ కావడంతో హైదరాబాద్ వైద్యశాలకు చికిత్స నిమిత్తం వెళ్ళారు. శుక్రవారం హైదరాబాద్ పర్యటనలో ఉన్న జారె ఆదినారాయణ నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న శిరీషను పరామర్శించారు. అయితే నిమ్స్ హాస్పిటల్‌లో కాలి ఇన్‌ఫెక్షన్‌కు ట్రీట్‌మెంట్ లేనందున జారె ఆదినారాయణ గాంధీ హాస్పిటల్ డాక్టర్‌తో మాట్లాడి ఆమెను నిమ్స్ నుండి గాంధీ ఆసుపత్రికి చికిత్స కోసం పంపించి జాయిన్ చేపించారు.

## ముఖ్యమంత్రి చిత్రానికి పాలాభిషేకం



*అశ్వారావుపేట రూరల్, మార్చి 15 ప్రభాతవార్త*

అశ్వారావుపేట కమ్మ సామాజిక వర్గం ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటన చేయడం పట్ల స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సిఎం చిత్రానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటుతో పేద, మద్య తరగతి వారికి ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి, కాసాని వెంకటేశ్వరావు, సుంకవల్లి వీరభద్రరావు, సంకురాత్రి సతీష్, తలసీల ప్రసాద్, అల్లూరి బుజ్జి, ఆండ్రు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు నిర్మాణానికి భూమిపూజ

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 15 ప్రభాతవార్త:*

నారాయణపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సూర్యంపేట గ్రామంలో శుక్రవారం మంచినీటి బోరు నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలో నీటి సమస్యను తెలుసుకున్న జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి తన నిధుల నుండి రూ.3లక్షలు వ్యయంతో బోరు, వాటర్ ట్యాంక్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు, జెడ్పీటిసిని స్థానికులు అభినందించారు.

# నూతన పంచాయతీ కార్యాలయం సరే...!

### విద్యుత్ సరఫరా ఏది...?

### సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయాలి...!

**కారేపలి, మార్చి 15, ప్రభాతవార్త :**

రూ. లక్షలు పంచాయితీ కార్యాలయం నిర్మాణం పూర్తి చేసుకుని ఎమ్మెల్యేచే ప్రారంభింపజేశారు. ఇంత వరకు బాగానే ఉంది. అసలు ట్విస్ట్ ఏంటంటే...? పంచాయితీ కార్యాలయ భవనానికి పూర్తిగా విద్యుత్ వైరింగ్ , ఫ్యాన్‌లు ఏర్పాటు పూర్తి చేశారు. కానీ విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో నేడు విద్యుత్ లేక నాన్నా ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా ఏర్పడిన చిన్న గ్రామ పంచాయితీ కావడంతో నిదుల లేమితో కొట్టుమిట్టాడుతున్న పంచాయితీకి విద్యుత్ సరఫరా కు డీడీ కట్టేందుకు భారీ అమౌంట్ ఎక్కడ...? నుంచి కేటాయింపులు జరుగుతాయనేది అర్థం కాని విషయం. కనీసం సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తే నైనా కొంత సమస్య పరిష్కారం అవుతుంది. దీనికి సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కారేపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయితీలలో గ్రామాల అభివృద్ధి కోసం, పాలన సౌలభ్యం కోసం పంచాయితీ కార్యాలయాల సొంత భవనాలను నిర్మించారు. సొంత భవనాలనైతే నిర్మించారు...? కానీ అందులో విద్యుత్ సౌకర్యం



కల్పించడం మాత్రం మరచిపోయారు. అందుకు ఉదాహరణగా భజ్యాతండా గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని చెప్పుకోవచ్చు. ఈ సంవత్సరం జనవరి 30న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా రూ. 20లక్షల నిధులతో నిర్మించబడిన ఈ గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. అయితే గ్రామ పంచాయితీలో విద్యుత్‌కు సంబంధించిన పనులు బల్బులు అమర్చడం వంటివి చేశారు. కానీ అందులో విద్యుత్ మీటర్ పెట్టకపోవడంతో, విద్యుత్ సౌకర్యం కోసం విద్యుత్ శాఖాధికారులను సంప్రదించగా ఎస్టిమేషన్ వేసి డబ్బులు చెల్లించి, డీడీ తీస్తేనే విద్యుత్ మీటర్ అమరుస్తామని తేల్చిచెప్పారు. అసలే చిన్న గ్రామ పంచాయితీ నకావడంతో గ్రామ పంచాయితీలో నిధుల కొరత వల్ల విద్యుత్ శాఖకు డబ్బులు చెల్లించలేని స్థితి నెలకొంది. పాలనా సౌలభ్యం



కొరకు గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని నిర్మించినా అందులో విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో, ప్యాన్లు తిరగక, అటు కార్యదర్శి కానీ ఇటు వచ్చిన ప్రజలు కానీ కార్యాలయంలో గాలి లేక ఊసూరు మంటున్నారు. విద్యుత్ సౌకర్యం ఖర్చుతో కూడుకున్న పని కావడంతో గ్రామ పంచాయితీలలో సర్పంచుల పదవీకాలం ముగియడంతో, నిధులు లేకపోవడంతో, ఏం చేయాలో తోచని స్థితిలో పంచాయితీ కార్యదర్శి ఆ భవనంలోనే ఊసూరుమంటూ తన పనులను చేసుకుంటున్నాడు. ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా గ్రామ పంచాయితీ కార్యాలయానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఒకవేళ విద్యుత్ సౌకర్యం కల్పించలేకపోతే దానికి ప్రత్యామ్నాయంగా కనీసం తక్కువ ఖర్చులో పూర్తి అయ్యే సోలార్ సిస్టమ్‌ను గాని నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఏజెన్సీలోని సమస్యలపై సత్వర పరిష్కారం చూపాలి

### ఈ నెల 20న గిరిజన హక్కుల సాధన మహా గర్జన సభ

**కారేపల్లి,మార్చి 15, ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేయాలని గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్ శుక్రవారం డిమాండ్ చేశారు. కారేపల్లిలో జరిగిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లా విభజన సందర్భంగా అప్పటి ప్రభుత్వం ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తానని మాట తప్పిందన్నారు. ఏజెన్సీ లో పోడు పట్టాలు ప్రజా వైద్యం అందుబాటులోకి తేవాలన్నారు. కారేపల్లి మండలంలో గ్రామంలో ప్రజలు కోసం దూర ప్రాంతాలకు వస్తుందని చీమలపాడు ప్రాంతంలో అదనపు పీహెచ్‌సీ ఏర్పాటుతో పాటు కారేపల్లి పీహెచ్‌సిని 30పడకల ఆస్పత్రిగా మార్చాలని, 108 అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడంతో గిరిజనులకు ఉన్నత విద్య దూరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు టానునాయక్ 74వ వర్ధంతి హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 20న జరగనున్న గిరిజన హక్కుల గర్జన సభను జయప్రదం చేయటానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. గిరిజన సమస్యల పరిష్కార లక్ష్యంగా రాబోయే రోజుల్లో గిరిజన సంఘం ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాల రూపకల్పన మహా గర్జన సభలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు బద్రు, బానోతు వీరన్న, సుమన్, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నామ పుట్టినరోజు వేడుకలు



**వైరా,మార్చి15,ప్రభాతవార్త:**

ఖమ్మం పార్లమెంటు సభ్యులు, పార్లమెంటులో బిఆర్ఎస్ పార్టీ పక్షనేత, రాబోయే ఎన్నికల్లో మరోసారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వైరా పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వార్యాలతో జీవించాలని, రాబోయే ఎన్నికల్లో మరోసారి విజయం సాధించాలని మనసారా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, వైరా మార్కెట్ మాజీ చైర్మన్ పసుపులేటి మోహహన్‌రావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కాపఆ మురళీకృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, పట్టణ నాయకులు మాదినేని ప్రసాద్, కౌన్సిలర్ తడికమళ్ళ నాగేశ్వరరావు, ఏదునూరి శ్రీను, గుజ్జర్లపూడి దేవరాజు, మాదినేని లక్ష్మణ్, దాసరి శ్రీనిఆసరావు, దొంతబోయిన వెంకటేశ్వర్లు, గోపి, రవి, నందిగామ మనోహర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## 20న గిరిజన హక్కుల గర్జన సభను జయప్రదం చేయాలి: భూక్యా వీరభద్రం

**కొణిజర్ల,మార్చి15,ప్రభాతవార్త:**



గిరిజనుల హక్కుల పరిరక్షణకై తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల గర్జన సభ జరుగుతుందని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం కోరారు. శుక్రవారం కొణిజర్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు తేజావత్ కృష్ణకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటయోధుడు ఠానునాయక్ 74వ వర్ధంతి సందర్భంగా జరిగిన గర్జన సభ జరుగుతుందని ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా కేంనరదంలో గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కొరకు వెటనే ఐటిడిఏ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు. ఇళ్ళు లేని గిరిజన ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు మొదటి ప్రాధాన్యతలో ఇవ్వాలని కోరారు. పోడు రైతులకు గిరి వికాస్ పథకం క్రింద అందరికి బోర్లు విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు తేజావత్ కృష్ణకాంత్, బానోతు హరిచంద్, తేజావత్ సీతారాములు, ధారావత్ నంద్యానాయక్, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## గాలికుంటు వ్యాధి టీకాలు ప్రారంభం



**కారేపల్లి,మార్చి 15, ప్రభాతవార్త :**

కారేపల్లి మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం ప్రారంభమైంది. మండల పశువైద్యాధికారి ఎం ఉపేందర్ టీకాను ప్రారంభించి మాట్లాడుతూ.... కారేపల్లి మండల వ్యాప్తంగా 41గ్రామ పంచాయితీలలో మండల పశు వైద్య సిబ్బంది గ్రామాలలో సందర్శిస్తూ పశువులకు వ్యాధి నివారణ టీకాలు అందజేస్తారన్నారు. మండలానికి 2 నుంచి 3 పశు వైద్య సిబ్బంది బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. 3నెలల వయస్సు పైబడిన పశువులన్నింటికి ఉచితంగా టీకాలు ఇస్తామని చెప్పారు. ప్రజా ప్రతినిధులకు, పశుపోషకులకు సమాచారం ఇచ్చి చాటింపు చేయించి గ్రామాలకు ఉదయాన్నే వెళ్ళి పశువులకు టీకాలు వేస్తామన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి ప్రమాదకరమైందని, ఈ వ్యాధి సోకిన పశువుల నోటిలో, కాళ్ళలో పుండ్లు ఏర్పడి మేత మేయక, నడవలేక నీరసిస్తాయన్నారు. పాడి పశువుల్లో పాల ఉత్పత్తి పడిపోతుందన్నారు. వ్యాధి సోకిన పశువులకు చికిత్స చేయకుంటే మరణిస్తాయన్నారు. పశువులకు టీకాలు వేసి చెవిపోగు వేసి పశువులు, వాటి యజమాని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. పశుపోషకులు పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించి వ్యాధులు సోకకుండా ఉండే అవకాశాన్ని రైతులు వినియోగించుకొని తమ పశువులకు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలన్నారు.

## గ్రామీణ అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యం



**కారేపల్లి, మార్చి 15, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో అంతర్గత రోడ్లకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని గాదెపాడు ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు భూక్యా సోనీజాంలానాయక్ శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని గాదెపాడు ఎస్సీ కాలనీలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ. 5లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 5లక్షలు మొత్తం రూ. 10లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. . కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను పక్కగా అమలు చేస్తుందన్నారు. రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలో ఏమైనా సమస్యలుంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళి ఆ సమస్యల పరిష్కారానికి తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాచేపల్లి శ్రీనివాసరెడ్డి, దారావత్ హరియా, లింగయ్య, భాస్కర్‌రావు, రంజిత్‌కుమార్, హఃమద్ పాల్గొన్నారు.

## అర్బన్ పార్కును సర్వే చేసిన సింగరేణి, అటవీశాఖలు "వార్త" కు స్పందన



*సత్తుపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణానికి ఆనుకొని అటవీశాఖ ఆధ్వర్యంలో 375 ఎకరాల భూ విస్తీర్ణంలో కొనసాగుతున్న నీలాద్రి అర్బన్ పార్కులో నాలుగు దిక్కులా పెన్సింగ్ వేయాల్సి ఉండగా, కేవలం మూడు వైపులే వేసి సింగరేణి పక్కన ప్రదేశాన్ని వదిలి వ వేయడంతో ఈ పార్కులో స్వేచ్ఛగా తిరిగే చుక్కల దుప్పులు వివిధ కారణాలతో మృత్యువాతకు గురవుతున్నాయని జంతు ప్రేమికుల్లో ఆందోళన నెలకొంది. వార్త దినపత్రికలో శుక్రవారం అంతరించి పోతున్న " వన్య ప్రాణులు .. పట్టించుకోని అటవీశాఖ ... పార్కులో ఖాళీ అవుతున్న చుక్కల దప్పులు" అనే శీర్షికన ప్రచురితమైంది. వార్త దినపత్రిక కథనానికి ఖమ్మం డిఎఫ్‌వో సిద్దార్ద విక్రమ్ సింగ్, కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజులు స్పందించి శుక్రవారం కింది స్థాయి సిబ్బందిని ఆదేశించడం జరిగింది. సింగరేణి జిఎం, అటవీశాఖ డిఎఫ్‌వోల ఆదేశాల మేరకు సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి, వన్య ప్రాణి నిపుణుడు దీపక్ నారాయణ, పర్యావరణ అధికారి సంతోష్ కుమార్‌లు, సత్తుపల్లి అటవీశాఖ డివిజన్ అధికారి వి. మంజుల, రేంజర్ స్నేహలత, బీట్ అధికారి వెంకటేశ్వర్లు హుటా హుటిన పార్కు ప్రదేశానికి చేరుకొని రెండు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. పార్కులో నుండి చుక్కల దుప్పులు బుధ,గురువారాలు రెండు రోజులు వరుసగా బయటకు రాగా కుక్కల భారిన పడటంతో ఒక దుప్పి స్పాట్‌లో మృతి చెందగా, రెండవ దుప్పి కాలు విరిగి చికిత్స పొందుతుంది. ఇలా ఈ పార్కులో దాదావు 200 పైగా దుప్పులు జీవిస్తుండగా, నాలుగు వైపులా ఉండాల్సిన పెన్సింగ్ మూడు వైపులే ఉండటం వల్ల పెన్సింగ్ లేని వైపు నుండి ఈ దుప్పులు బయటకు రావడంతో వీధి కుక్కల భారిన పడి మృత్యువాతకు గురవుతున్నాయని, నిత్యం ఈ సంఘటనల మూలంగా వన్య ప్రాణులు చనిపోతుంటే అటవీశాఖ అధికారులు నియంత్రించలేకపోతున్నారని జంతు ప్రేమికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వన్య ప్రాణులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫారెస్టు డివిజన్ అధికారి వి. మంజుల , రేంజర్ స్నేహలతలు శుక్రవారం విలేకరులకు తెలిపారు. మున్సిపాలిటీ వారు చెత్త, చెదారం ఆ ప్రాంతం వైపు వేయడం వల్ల అక్కడకు వీధి కుక్కలు వచ్చి పార్కులోని చుక్కల దుప్పులను వేటాడి తింటున్నాయని ఆ శాఖ వారు చర్యలు తీసుకుంటే బావుంటుందని వారు అన్నారు.

అర్బన్ పార్కులో జీవిస్తున్నటువంటి దుప్పుల కదలికలు స్వేచ్ఛగా ఉండాలని, దుప్పుల కదలికలను ఆపకూడదని, ఇప్పటి వరకు ఎటువంటి ప్రమాదాలు జరగలేదని, అటవీభూమి మరియు ఓపెన్ కాస్టుకు ఇచ్చిన భూమికి మధ్య పెన్సింగ్ వేయరాదని, నాటి రేంజర్ వెంకటేశ్వర్లు కొత్తగూడెం జిఎంకు 2023 మార్చి 24న లెటర్ ఇవ్వడం జరిగిందని,

అందుకే నాల్గవ వైపు పెన్సింగ్ వేయలేదని, ఇందులో సింగరేణి వైఫల్యం ఏమీ లేదని , సింగరేణి యాజమాన్యంపై సత్తుపల్లి రేంజర్ స్నేహలత ఇచ్చిన ఆరోపణలో వాస్తవం లేదని ప్రాజెక్టు అధికారి వెంకటాచారి శుక్రవారం పత్రికలకు తెలిపారు.

## ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం

*పినపాక, మార్చి 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని వలస ఆదివాసీ గ్రామం ఎర్రగుంటలో శుక్రవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు దుర్గాభవాని సిబ్బందితో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని మాట్లాడుతూ వలస ఆదివాసీ గ్రామాలతో పాటు గ్రామ పంచాయతీల పరిధిలో సైతం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని స్థానిక ప్రజలు ప్రభుత్వ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వడదెబ్బకి గురి కాకుండా ఉండాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయరాదన్నారు. ప్రజల తమ నివాస పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. స్థానిక ఆదివాసీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. అదేవిధంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. గ్రామాల్లో అనారోగ్య సమస్యలు తలెత్తినట్లయితే నాటు మందులు వాడకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల నూతన కమిటి ఏర్పాటు

*పెనుబల్లి, మార్చి 15, ప్రభాతవార్త*

పెనుబల్లి మండల పంచాయితీ కార్యదర్శుల సమావేశం మండల కేంద్రమైన పెనుబల్లిలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పెనుబల్లి మండల కార్యదర్శుల నూతన కమిటీను ఏర్పాటు చేశారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్వీ ప్రసాద్, అధ్యక్షులుగా జె. సీతారాములు, ప్రధాన కార్యదర్శిగా ఆర్. హరీన్ చక్రవర్తి, ఉపాధ్యక్షులుగా వి. వెంకటరామిరెడ్డి, డి. హరిత, కోశాధికారిగా వి. సౌజన్య, కార్యవర్గ సభ్యులుగా కె. రాంప్రసాద్, డి. రవికుమార్, జే శ్రీకాంత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*పెనుబల్లి రూరల్, మార్చి 15, ప్రభాతవార్త*

పెనుబల్లి 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు పెనుబల్లి, వీయం. బంజర్, రామచంద్రరావు బంజర్, ఎర్ల బంజర్, రంగారావు బంజర్, సీతారాంపురం, టేకులపల్లి, బయ్యన్నగూడెం, నాయకులగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని పెనుబల్లి విద్యుత్‌శాఖ అధికారులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## తల్లాడలో ఫోక్సో కేసు నమోదు

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

ఓ మైనర్ బాలిక ఒంటరిగా చదువుతుండగా ఓ యువకుడు వెనుక నుండి వెళ్ళి హత్తుకోవడంతో ఆ యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి. కొండలరావు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలకు ఎవరు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## వివాహిత ఆత్మహత్య

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో ఓ వివాహిత మహిళ క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై బి. కొండలరావు తెలిపారు. కటికి రాగిణి అనే మహిళ భార్యాభర్తల మధ్య స్వల్ప మనస్పర్ధలు రాగా క్షణికావేశానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*తల్లాడ, మార్చి 15, ప్రభాతవార్త*

తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 2.00ల వరకు మండల పరిధిలోని తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## జేవీఆర్ డిగ్రీ కళాశాలలో స్పోర్ట్స్ మీట్



*సత్తుపల్లి, మార్చి 15, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో శుక్రవారం క్రీడా పోటీలు నిర్వహించారు. నెహ్రూ యువ కేంద్రం అధికారి చింతల అన్వేష్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి భానుచందర్ సహకారంతో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కబడ్డీ, వాలీవాల్, టగ్ఆఫ్‌వార్ ఆటలను విద్యార్థులకు, నారీ శక్తి ఫిట్‌నెస్ కార్యక్రమంలో భాగంగా టగ్ ఆఫ్‌వార్ ఆటలను నిర్వహించారుదుదీ క్రీడా పోటీలను సత్తుపల్లి సిఐ కిరణ్, కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో వాలీ బాల్ ఆటలో ఘనంగా ప్రారంభించారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు నెహ్రూ యువ కేంద్రం వారు బహుమతులతో పాటిస్పేషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జాని, క్రీడల కన్వీనర్ బంగారి, ఎన్ఎస్ఎస్ పిపి. డా. ఎం. మాధవి, మహిళా సాధికారిత విభాగం కన్వీనర్ సుభాషిణి, డా. విజయలక్ష్మీ, రవి కుమార్, మధులు ఈ క్రీడలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృంధం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు..




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## హనుమతండాలో గాలి కుంటు టీకాలు



*కల్లూరు, మార్చి 15, ప్రభాతవార్త*

మండల పరిధిలోని హనుమతండా, లక్ష్మతండా, గనియా తండా, చిన్నకోరుకొండి గ్రామాలలో ఆవులకు, గేదెలకు గాలికుంటు టీకాల కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో 51 ఆవులకు, 576 గేదెలకు టీకాలు వేసినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ మమత తెలిపారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనందున పాడి రైతులు తమ పశువులకు తగినంత త్రాగునీటిని అందిస్తూ మేత కొరత రాకుండా చూసుకుంటూ ఎండ తాకిడి ఎక్కువగా ఉన్న సమయంలో పశువులకు నీడను కల్పిస్తూ వడదెబ్బ తగలకుండా పశువులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, సిబ్బంది, గోపాలమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పూలాభిషేకం



*కల్లూరు, మార్చి 15, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కల్లూరు మండల కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధాకృష్ణమూర్తి, తెలుగుదేశం నాయకులు కాకర్ల రంగారావు, వేణు, సత్యంబాబు, రాధాకృష్ణ, జాస్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో సిలువ ప్రదర్శన



*కల్లూరు, మార్చి 15, ప్రభాతవార్త*

కల్లూరు మండలం చెన్నూరు గ్రామంలోని పురవీధులలో ఆర్‌సిఎం చర్చి ఆధ్వర్యంలో సిలువ మార్గ ప్రదర్శన నిర్వహించారు. ఏసు ప్రభు మరణ సమయంలో 14 సార్లు పడిన పాట్లను స్మరించుకుంటూ, బైబిల్ వాక్యాలను చదువుకుంటూ, పాటలను పాడుకుంటూ, పురవీధులలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు జరిగాయి. మత గురువులు జోజిబాబు మాట్లాడుతూ పాపుల రక్షణార్థమై కల్వరి కొండలో క్రీస్తు ప్రభువు రక్తాన్ని చిందించి మరణించాడని ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటూ జీవిస్తూ ఉండాలని క్రైస్తవులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపదేశకులు, సంఘ పెద్దలు, సంఘస్థులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిలువ మార్గం విజయవంతం




కామేపల్లి,మార్చి 15, (ప్రభాతవార్త) :
మండల కేంద్రమైన కామేపల్లిలో శుక్రవారం సిలువ మార్గం కార్యక్రమంను విజయవంతంగా నిర్వహించారు. ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడేని పురస్కరించుకొని క్రైస్తవ సోదరులు సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో సిలువ మార్గం నిర్వహించారు. చర్చి మొదలుకొని గ్రామ పురవీధుల్లో 12స్థావరాలు ఏర్పాటు చేసి అట్టి స్థావరాల వద్ద క్రైస్తవ సోదరులు ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. జీసస్ గీతాలు ఆలపిస్తూ సిలువ మార్గం నిర్వహించారు. సిలువ మార్గం విశిష్టతను కారేపల్లి విచారణ గురువులు రెవ రెండ్ కనపర్తి ప్రకాష్, వినయ్‌లు వివరించారు. క్రైస్తవ సోదరులు జీసస్ సందేశానికి అనుగుణంగా నడుచుకోవాలని, సత్ ప్రవర్తనతో మెలగాలన్నారు. తొలుత చర్చిలో ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అత్యంత సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ సిలువ మార్గంలో పంతులు శీలపాక వీరభద్రం, సంఘస్తులు శీలపాక శేషయ్య, శీలపాక మహేష్, మార్కపుడి రాంబాబు, బుట్టి నాగరాజు, బుట్టి గోపి, మాగంటి సందీప్, చిప్పలపల్లి రఘుపతి, చిలుముల ఆనందరావు, బుట్టి ప్రభాకర్, చిలుముల వీరబాబు, చిలుముల శ్రీకాంత్, కన్నమాల శ్రీనివాస్, మేదర వెంకటేశ్వర్లు, మాగంటి బిక్షం, మేదర లక్ష్మీ, దొడ్డిగర్ల ఆరోగ్యం, కురం రంబాయమ్మ, చిలుముల ఉపేంద్రమ్మ, రీనా, సునీత, మాధవి, కురవమ్మ, సైదమ్మ, కీంర్తి, నాగలక్ష్మీ, మాగంటి నాగమణి, చిప్పలపల్లి మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అన్యాయం : బ్రహ్మయ్య

నేలకొండపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త):
బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడి అరెస్టు చేయడం అన్యాయమని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు స్థానిక విలేకరులతో ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ బిజేపి బెదిరింపు చర్యలలో భాగమే కవితను అరెస్టు చేయడమని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడంను ఆయన తీవ్రంగా ఖండించారు. బిజేపి పార్టీ బెదిరింపులకు ఎవ్వరు భయపడేది లేదని ఆయన అన్నారు. ముందస్తు ప్రణాళికతోనే కవితను అరెస్టు చేసారని ఆయన చెప్పారు. తెలంగాణ సమాజం ఎమ్మెల్సీ కవితకు అండగా ఉంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ గొంతుకను కేంద్ర బిజేపి ప్రభుత్వం నొక్కేస్తుందని ఆయన అన్నారు. బిజేపి కుటిల పన్నాగాలను, కుట్రలను దేశం గమనిస్తోందని ఆయన అన్నారు. బిజేపి కుట్రలను చట్టపరంగా ఎదుర్కొంటామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, శాఖమూరి సతీష్, బొలికొండవెంకటనారాయణ పాల్గొన్నారు.



## గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

నిడమనూరు, మార్చి 15, (ప్రభాతవార్త):
గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శుక్రవారం ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని నిడమనూరు మండలం ముకుందాపురం సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్‌లో భాగంగా పోషణ్‌బి పడాయిబి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయాల ఆహారం తీసుకొని పోషణ లోపాన్ని నివారించవచ్చన్నారు. అదేవిధంగా గిరిజన సంప్రదాయ వంటకాలు తీసుకోవాలన్నారు. ఈసీసీఈ భాగంగా ఆట పాటల ద్వారా పోషకాహారం తీసుకుంటూ చదువుపై పిల్లలకు శ్రద్ధ కలిగేలా చూడాలన్నారు. చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. గర్భిణీ నుంచి 2 సంవత్సరాల పిల్లల వరకు పోషణ సంబంధించిన ఐరన్, కాల్షియం తదితర ఆహార పదార్థాలు పెట్టాలన్నారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాజేశ్వరి, రుక్మిణి, మనోహరమ్మ, పార్వతమ్మ, నాగలక్ష్మి, నాగరాణి, రేణుక, ప్రశాంతి, మహేశ్వరి, రేణుక తదితరులు ఉన్నారు.

## సీతారామ ప్రాజెక్టు కాల్వ భూ నిర్వాసితులకు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి

కామేపల్లి,మార్చి 15, (ప్రభాతవార్త) :



కామేపల్లి మండలంలో సీతారాం ప్రాజెక్టు కాల్వల కింద భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం శుక్రవారం డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో కామేపల్లి తహశీల్దార్ సిహెచ్ సుధాకర్‌కు సీతారాం ప్రాజెక్టు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ.... 5సంవత్సరాల నుండి భూములను ప్రభుత్వం రికార్డు చేయడంతో రైతుబందు రాక రుణాలు రాక ప్రభుత్వ భూమిగా గుర్తిస్తూ ఆ భూముల రైతులకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జిల్లా కలెక్టర్‌కి, ఆర్డీవో, ఇరిగేషన్, ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నిధులు విడుదల చేసి అందించని ఎడల తహశీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆంగోత్ బాలాజీ, వీరయ్య, దీవెల రంగయ్య, నాగేశ్వరరావు, రెడబోతు గోపిరెడ్డి, సామరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కామేపల్లి, మార్చి 15, (ప్రభాతవార్త) :
కామేపల్లి మండలం పొన్నెకల్లు సబ్ స్టేషన్ పరిధిలోని పొన్నెకల్లు టౌన్ ఫీడర్, పొన్నెకల్లు లిఫ్ట్ ఫీడర్, బండిపాడు ఫీడర్, పుల్లారు ఫీడర్, వీఆర్ బంజర ఫీడర్లకు పొన్నెకల్లు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు వ్యవసాయ మోటార్లకు ఇండ్లకు శనివారం కరెంట్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కొత్తలింగాల ఏఈ ఎన్ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు 33కేవీ ఎస్ఎస్ పొన్నెకల్లులో మరమ్మత్తు పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి...

కామేపల్లి, మార్చి 15, (ప్రభాతవార్త) :



వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కామేపల్లి రైతు వేదికలో శుక్రవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. రైతులకు మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్షలు, రసాయన ఎరువుల వినియోగం తగ్గించుట, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం తదితర అంశాలపై మండల వ్యవసాయ అధికారిణి బి తారాదేవి రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ శిక్షణలో ఏఈవో శ్రీకన్య, రైతులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నతస్థాయి



కొణిజర్ల,మార్చి15,(ప్రభాతవార్త):
విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణతో కూడిన విద్యతోనే సాధ్యమని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు డి.అబ్రహం కోరారు. శుక్రవారం తనికెళ్ల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 60 మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ పరీక్షల సామాగ్రిని సమకూర్చింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్రహం మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ విద్యారంగానికి చేస్తున్న సేవలు అభినందనీయమని, గతంలో పాఠశాలకు కుర్చీలు అందించడంతో పాటు పాఠశాలలో మెరిట్ విద్యార్థులకు జ్ఞాపికలు అందించారని తెలిపారు. విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించడం ద్వారా తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఖజానా అధికారి పసుమర్తి సుధాకర్‌రావు, గ్రామానికి చెందిన పి.శంకర్‌రావు, సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, సాగర్, చంద్రశేఖర్, జకీరాబేగం, ఎస్‌విఎస్.మూర్తి, జనార్దన్‌రావు, సురేష్‌కుమార్, రాజరత్నం, నాగమణి, లక్ష్మీప్రియ, వెంకటేశ్వరరావు, ఆర్‌వి.సావిత్రి, ప్రభాకర్, కె.సునీత, ఎస్.సునీత, నూర్జహాన్‌బేగం, జగన్మోహన్‌రావు, సుభాషిణి, విద్యార్థులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## వినియోగదారుల చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలి



నేలకొండపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త):
వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఖమ్మం ఎస్ఆర్అండ్‌బిజిఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకురాలు డి.సుజాత వెల్లడించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఆకళాశాల కామర్స్ విభాగం, కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో వినియోగదారుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతో పాటు మార్కెట్ మోసాలు, వివాదాల పరిష్కార వేదికల గురించి విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్, కామర్స్ విభాగం ఇంచార్జ్ డాక్టర్ ఎన్.మాధవరావు, అధ్యాపకులు డాక్టర్ సిహెచ్.శ్రీనివాస్, డాక్టర్ బి.నాగేశ్వరరావు, డాక్టర్ పి.అనిత, జానకిరామారావు, కే.శ్రీనివాస్, మాధవి, కోటమ్మ, డాక్టర్ ఆర్.వెంకటరాజం, అప్పారావు, కుమారి వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాన్సీరాం ఆశయాల సాధన కోసం ఉద్యమించాలి



నేలకొండపల్లి, మార్చి 15 (ప్రభాతవార్త):
మాన్యశ్రీ కన్సీరాం ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల ఈదయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి నందు మహజన సోషలిస్టు పార్టీ, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో మాన్యశ్రీ కాన్సీరాం 90వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాన్యశ్రీ కాన్సిరాం చిత్రపటంకు పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఐ జిల్లా అధ్యక్షుడు పెద్దపాక వెంకట్, ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు మాదాను వెంకన్న, మాజీ ఎంపిటిసి మెంబర్ గుడిపాటి ముక్కంటి, మండల సిపిఎం నాయకుడు పగిడికత్తుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు పెద్దపాక వెంకటేశ్వర్లు, దళిత సంఘాల నాయకులు పి.నాగరాజు, సత్యం, భార్గవ్, కిరణ్, రాణాప్రతాప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

**- మంత్రి తుమ్మల**
**- నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



**కార్పొరేషన్, మార్చి15, ప్రభాతవార్త:-**
ఖమ్మం నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. 49వ డివిజన్‌లో రూ.70.21లక్షలతో రామాలయం సెంటర్ వద్ద,57వ డివిజన్ వికలాంగుల కాలనీలో రూ.72.00లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు సైడ్ కాలువల నిర్మాణ పనులకు,5వ డివిజన్ యుపిహెచ్ కాలనీలో రూ.72లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 2వ డివిజన్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద రూ.72లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాలువల పనులకు 8వ డివిజన్ గోపాలపురంలో రూ.72లక్షలతో చేపట్టే సిసి రోడ్డు, సైడ్ కాలువల నిర్మాణ పనులకు,27వ డివిజన్ శ్రీనివాసనగర్‌లో, రూ.74లక్షలతో చేపట్టే సిసి రోడ్డు సైడ్ కాలువ పనులకు రూ.25కోట్ల అంచనాలతో చేపట్టే ఖమ్మం-కొదుమూరు 2లైన్ల ఆర్అండ్‌బి రహదారిని 4లైన్ల రహదారిగా అభివృద్ధి పటిష్ట పరిచే పనులకు మంత్రి శంకస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వికలాంగుల కాలనీ వద్ద జరిగిన సిసి రోడ్డు సైడ్ కాలువల శంకుస్థాపన సందర్భంగా నగర పాలక సంస్థ సిబ్బందికి చెందిన సెప్టిక్ ట్యాంక్ క్లినింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఇట్టి మిషనరీని నగర పాలక సంస్థకు చెందిన లిక్విడ్ వెస్ట్‌పై పనిచేసే వారికి మాన్యువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేటట్లుగా నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్సియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడిపై రుణ సౌకర్యం అందించబడింది. ఈ యూనిట్ విలువ రూ. 19.34 లక్షలు కాగా సబ్సిడి మొత్తం రూ.8.50 లక్షలు సబ్సిడి పోగా మిగులు మొత్తం వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది.ఈ మిషనరీ నగర పాలక సంస్థ ఎంగేజ్ చేసుకొని వారికి ఉపాధి కల్పిస్తుంది.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ పునకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శసురభీ, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యామ్ ప్రసాద్, పిఆర్ఎస్ఈ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్ కుమార్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులు చాలా కీలకం





**సెక్టార్ అధికారులు విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి**
**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం, మార్చి 15, ప్రభాతవార్త:-**
సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు.శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్,పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సంఘ నియమ,నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలన్నారు.సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్‌కు 72గంటల ముందు, పోలింగ్‌కు ఒక రోజు ముందు,పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు.వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారని గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు.ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్‌పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు.ఈవిఎంల రవాణా చాలా జాగ్రత్తగా చేయాలన్నారు. ఈవిఎంల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోస్డ్ వాహనంలోను, ఎస్కార్డ్‌తో పాటు చేపట్టాలన్నారు.సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి అర్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు.ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ సమర్ధవంతగా నిర్వర్తించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్‌నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ శిక్షణా ఐపిఎస్ మౌనిక, అదనపు డిసిపి జి.ప్రసాదరావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె.శ్రీరామ్, ఆర్డీవోలు, ఏసిపిలు, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లు

**మహిళలు పేరు మీద మంజూరి పత్రాలు**
**ఇంచార్జి మంత్రి అధ్యక్షతన జాబితా**
**ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల**



**రఘునాధపాలెం, మార్చి 15, ప్రభాతవార్త:-**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన నిరుపేదలకు గ్రామ పంచాయితిల యూనిట్‌గా జనాభా ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మహార్ధశ పట్టనుంది. ఈ నెల 11వ తేదిన ప్రభుత్వం ఈ పధకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల చేస్తూ రూపొందించిన విధి విదానాలు ఇలా ఉన్నాయి. ఇందిరమ్మ ఇండ్లు మహిళలు పేరిట మంజూరి పత్రాలు ఇవ్వాలనే లక్ష్యంతో గైడ్‌లైన్స్‌ను రూపొందించింది. దీనికి రేషన్‌కార్డు, ఆధారంగా పరిగణిస్తూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారు మాత్రమే అర్హులుగా గుర్తిస్తారు.లబ్ధిదారుడు గ్రామం లేదా అర్బన్ లోకల్‌బాడికి చెందిన వారై ఉండటంతో పాటు మహిళల పేరుటనే ఇండ్లు ఇస్తామని ప్రకటన వెలువడిన నేపథ్యంలో ఇప్పటి నుండే గ్రామీణ ప్రాంతాల్లో స్థలాలు ఉన్న లబ్ధిదారులు గంపెడాసతో ఎదురు చూస్తున్నారు.ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ప్రకటించింది.ఖమ్మంనియోజకవర్గంలోని ఏకైక మండలం రఘునాధపాలెంకు ఈసారి అత్యధిక శాతం ఇండ్లు వస్తాయని లబ్ధిదారులు ఆశలు పెట్టుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభ దశలో ముందుగా సొంత స్థలం ఉన్న వారికి ప్రాధాన్యతను గుర్తిస్తారు.స్థలం లేక అద్దె నివాసాల్లో ఉంటున్న వారికి కూడా ఈ పధకానికి అర్హులుగా పరిగణలోకి తీసుకుంటున్నారు. ప్రతి ఇంటి నిర్మాణానికి కనీసం ఆర్‌సి పద్ధతిల్లో 400 అడుగులు స్థలం ఉండాల్సి ఉంది.ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం ఒక్కొఇంటికి రూ.5లక్షలు చొప్పున ఆర్ధిక సహాయం లబ్ధిదారులు అందుకోనున్నారు.ప్రథమ దశలో బెస్‌మెంట్ లెవల్ వరకు రూ.లక్ష, స్లాబ్ లెవల్ వరకు రూ.లక్ష, స్లాబ్ వేసిన తర్వాత రూ.2లక్షలు ఇండ్లు పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు లబ్ధిదారుల పేరిట ప్రభుత్వం చెల్లించనుంది. ఖమ్మం జిల్లాకు ఇంచార్జి మంత్రిగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధ్యక్షతన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దీనికి జిల్లా కలెక్టర్ ఇంచార్జి మంత్రి ఇచ్చిన జాబితాను పరిగణలోకి తీసుకొని కలెక్టర తుది జాబితాను ప్రకటిస్తారు.ఈ మేరకు రోడ్లు భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివసరాజు జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఇందిరమ్మ ఇండ్ల మార్గదర్శకాలు విడుదలతో గ్రామాల్లో అర్హులైన నిరుపేదలు వారి ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తు చేసుకొనే పనిలో నిమగ్నమయ్యారు.



## పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన బాధ్యత అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలదే

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15 - ప్రభాతవార్త:**
జిల్లాలోని యూడైస్ డేటా ప్రకాంర గుర్తించబడిన 697 పాఠశాలల్లో అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు రూ.22.69 కోట్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, లోకల్‌బాడీ పాఠశాలల హెచ్ఎంలు, ఎంపీడీవోలు, అన్ని ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, డీఆర్‌డీవో, ఇతర అధికారులతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ... జిల్లాలో 697 పాఠశాలల్లో అత్యవసర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు వీటిలో మైనర్, మేజర్ రిపేర్లు, విద్యుదీనదకరణ, తాగునీటి వసతి కల్పన బాలికల టాయిలెట్లు, వంటి వాటిని గుర్తించి వీటిని త్వరితగతిన పూర్తి చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే పనులు చేయించనున్నట్లు చెప్పారు. దీనికోసం జిల్లాలో గుర్తించబడిన 697 పాఠశాలల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా, గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఛైర్మన్‌గా, పాటశాలలో ప్రతీ తరగతి నుంచి ముగ్గురు పిల్లల తల్లులు కమిటీ సభ్యులుగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీ ఛైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల పేరుతో ఉమ్మడి బ్యాంకు ఖాతాను తెరవాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే బాలికల టాయిలెట్లు నిర్మాణానికి సంబంధించి సంబంధిత ఎస్టిమేషన్లు వెంటనే అప్‌లోడ్ చేఉయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంజూరైనటువంటి పనులను ఎటువంటి అలసత్వం లేకుండా నాణ్యతతో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో హెచ్ఎంలు నాణ్యతతో చేయించుకోవాలని, పనులలో నాణ్యత లోపానికి సంబంధిత హెచ్ఎంలు, కమిటీ అధ్యక్షులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారుతీ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, డీఈవో వెంకటేశ్వర చారీ, వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఎస్సీలు, డీఈలు పాల్గొన్నారు.

## వస్తువు కొనుగోలు రశీదు తప్పనిసరి

**- జిల్లా పౌర సరఫరాల అధికారి రుక్మిణి**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 15 - ప్రభాతవార్త:**



వస్తువు కొనుగోలు రశీదును వినియోగదారులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి అన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వినియోగదారులందరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు విధిగా బిల్లులు తీసుకోవాలని, కొనుగోలు చేసిన వస్తువు ఏదైనా చెడిపోతే వినియోగదారుల హక్కుల ఫోరంలో ఫిర్యాదు చేసి తమకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా తూనికలు కొలతల అధికారి మనోహర్ మాట్లాడుతూ... వస్తువు తూకంలో వినియోగదారులు నిశితంగా పరిశీలించాలని, తూకాలలో మోసపోవద్దని వస్తువు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాపారస్తులు ఉపయోగించే తూనికలు కొలతల పరికరాలను సకాలంలో ముద్రవేయించుకొని లైసెన్సు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై డీఎం త్రినాథ్‌బాబు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సంపత్‌కుమార్, అసిస్టెంట్ ఇన్ ప్రోహిబిషన్ ఎక్సైజ్ కరంచంద్, కన్స్యూమర్ రైట్ ఆర్గనైజేషన్ గుగులోత్ బాలు, రాజ్‌పుత్ ఆర్గనైజేషన్ కొత్తగూడెం రాజేవ్వరిలు పాల్గొన్నారు.